# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

శుక్రవారం 27, ఫిబ్రవరి 2026


## కాంగ్రెస్ ఇండ్లు కూల్చిన చోటే, మా ప్రభుత్వం వచ్చాక

# ఇండ్లు కట్టించే బాధ్యత మాది : కేటీఆర్

- ఖమ్మం వెలుగుమట్లలో వందలాది పేదల ఇండ్లను కూల్చేసిన కాంగ్రెస్ సర్కార్!
- బాధితులకు అండగా నిలిచి, ధైర్యం చెప్పిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,మాజీ మంత్రి పువ్వాడ
- కాంగ్రెస్ కూల్చివేతలపై శాసనసభ నుంచి సుప్రీంకోర్టు వరకు పోరాటం చేస్తాం..
- ఇందిరమ్మ రాజ్యం అంటే ఇళ్లు కూల్చడమేనా?
- పట్టాలు, పన్ను రశీదులు ఉన్నా మెడలు పట్టి గెంటేస్తారా?
- అర్ధరాత్రి అరాచకం.. నోటీసులు లేకుండా కూల్చివేతలా? ఖమ్మం వెలుగుమట్ల బాధితుల కన్నీటి గాథ.

2 లో..





ఖమ్మం, సూర్య బ్యూరో ఖమ్మం వెలుగుమట్లలో కాంగ్రెస్ సర్కార్ చేపట్టిన ఇళ్ల కూల్చివేత బాధితులను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించిన సమయంలో హృదయవిదారక దృశ్యాలు కనిపించాయి. బాధితులు తమ కన్నీళ్లను ఆపుకుంటూ, తమ వద్ద ఉన్న భూమి పట్టా కాగితాలు, ప్రభుత్వానికి కట్టిన ఆస్తి పన్ను రశీదులు, ఇంటి పన్ను కాగితాలు, విద్యుత్ కనెక్షన్ కోసం కట్టిన డీడీలను కేటీఆర్ కు చూపించారు. "అన్నా, ఇవన్నీ ప్రభుత్వమే ఇచ్చిన కాగితాలు కదా, మరి మా ఇళ్లను ఎలా కూలుస్తారు?" అంటూ వారు తమ ఆవేదనను వెళ్లగక్కారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో జీవోల ప్రకారం దరఖాస్తు చేసుకుని, ఎలాంటి ఇబ్బంది లేకుండా నివసిస్తున్న తమను, ప్రస్తుత ప్రభుత్వం అర్ధరాత్రి వేళ దౌర్జన్యంగా ఖాళీ చేయించిందని వారు వాపోయారు.

# పేదలే ఇందిరమ్మ ప్రభుత్వం పేటెంట్

- వెలుగుమెట్లలో 2023లో ఇళ్లు కూలగొట్టింది బిఆర్ఎస్ ప్రభుత్వమే.
- బాధితులకు ఇంటిస్థలం, ఇళ్లు ఇచ్చే బాధ్యత మాది..
- ప్రభుత్వ ప్రగతిని చూడలేని కేసీఆర్ & కో విష ప్రచారం
- వరుస ఎన్నికల్లో ప్రజల బుద్ధి చెబుతున్నా మారని బిఆర్ఎస్ వైఖరి
- కాళేశ్వరం ప్రాజెక్ట్ లో బిఆర్ఎస్ అవినీతికి బిజేపీ సహకారం
- కేసీఆర్ అసెంబ్లీకి రావాలి- మంచి సలహాలు సూచనలు ఇవ్వాలి
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టీకరణ

2 లో..



## నేడు గుడిపాడు మోక్ష వెంకటేశ్వర స్వామి కళ్యాణం

- పాల్గొనున్న వేలాదిమంది భక్తులు.
- నూతన ఆలయ ప్రతిష్టా ఉత్సవాలు.

2 లో..



## రూ 2 కోట్ల 5 లక్షల అక్రమ గంజాయి పట్టివేత

- 408.185 కేజీల నిషేధిత గంజాయి స్వాధీనం
- ద్విచక్ర వాహనం, కంటైనర్, 4 సెల్ ఫోన్లు స్వాధీనం
- ముగ్గురు వ్యక్తుల అరెస్ట్
- విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన ఎస్పీ రోహిత్ రాజ్



2 లో..



చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్) 2 కోట్ల 5 లక్షల విలువచేసే నిషేధిత గంజాయిని చుంచుపల్లి పోలీసులు మరియు సిసిఎస్ పోలీసులు స్వాధీన పరుచుకున్నారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ రోహిత్ రాజ్ వివరాలు వెల్లడించారు.

# కాంగ్రెస్ ఇండ్లు కూల్చిన చోటే, మా ప్రభుత్వం వచ్చాక ఇండ్లు కట్టించే బాధ్యత మాది :::కేటీఆర్









**ప్రభుత్వ వైఖరిపై కేటీఆర్ ఆగ్రహం.**

బాధితుల వద్ద ఉన్న అన్ని రకాల ధృవీకరణ పత్రాలను పరిశీలించిన కేటీఆర్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. పేదలకు ఇళ్లు కట్టించి ఇవ్వాల్సిన "ఇందిరమ్మ రాజ్యం"లో, ఉన్న ఇళ్లను కూలగొట్టడం అన్యాయమని ధ్వజమెత్తారు. ప్రభుత్వమే ఇచ్చిన పట్టాలు, భూదాన్ బోర్డు పత్రాలు మరియు కోర్టు ఆర్డర్లు ఉన్నప్పటికీ, కనీస నోటీసులు ఇవ్వకుండా ఇళ్లను ధ్వంసం చేయడం అమానుషమని ఆయన విమర్శించారు. ఖమ్మంలో 150 ఇళ్లతో పాటు, మహబూబ్ నగర్‌లో దివ్యాంగుల ఇళ్లను కూడా కూల్చివేయడం ఈ ప్రభుత్వ అరాచక పాలనకు నిదర్శనమని ఆయన దుయ్యబట్టారు. కేవలం ఆర్డీవోను బదిలీ చేస్తే సరిపోదని, బాధితులకు న్యాయం జరగాలని డిమాండ్ చేశారు.

**బాధితులకు భరోసా మరియు పునరావాస హామీ**

కూల్చివేతకు గురైన కుటుంబాలకు కేటీఆర్ అండగా నిలిచారు. "మీరు ఎవరూ అధైర్యపడకండి, ఏడవకండి.. మీ అందరికీ మళ్ళీ ఇదే స్థలంలో ఇళ్లు కట్టించి, గృహప్రవేశాలు చేయించే బాధ్యత నాది" అని ఆయన హామీ ఇచ్చారు. ఈ పోరాటంలో భాగంగా కలెక్టర్ మరియు చీఫ్ సెక్రటరీలను కలిసి



బాధితుల పక్షాన నిలబడతామని చెప్పారు. శాసనసభ, శాసనమండలి వేదికలుగా ఈ అన్యాయాన్ని ప్రశ్నిస్తామని, అవసరమైతే సుప్రీంకోర్టు వరకు వెళ్లి న్యాయ పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. పేదల పక్షాన పోరాడాలని కేసీఆర్ ప్రత్యేకంగా చెప్పారని, బాధితులు ఐకమత్యంగా ఉండాలని ఆయన కోరారు.

**న్యాయ పోరాటంపై స్పష్టత..**

ప్రభుత్వం బాధితులను విడదీసే ప్రయత్నం చేస్తుందని, కానీ అందరూ కలిసికట్టుగా ఉంటేనే విజయం సాధించగలమని కేటీఆర్ సూచించారు. కలెక్టర్ తమతో అబద్ధాలు చెప్పారని బాధిత మహిళలు ఫిర్యాదు చేయగా, అధికారులు మరియు ప్రభుత్వం చేస్తున్న తప్పులను ఎండగడతామని ఆయన భరోసా ఇచ్చారు. చట్టపరమైన అన్ని ఆధారాలు బాధితుల వైపు ఉన్నాయని, కాబట్టి భయపడాల్సిన అవసరం లేదని కేటీఆర్ వారికి ధైర్యాన్ని నూరిపోశారు.

# పేదలే ఇందిరమ్మ ప్రభుత్వం పేటెంట్

రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల నుంచి ఇప్పటివరకు జరిగిన పార్లమెంటు, ఉప ఎన్నికలు, పంచాయితీరాజ్, మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టం కట్టడాన్ని జీర్ణించుకోలేక ప్రతిపక్ష బిఆర్ఎస్ నేతలు ప్రభుత్వంపై విషప్రచారం చేస్తున్నారని, దీనికి మరోవైపు బిజేపీ నేతలు వంతపాడుతున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు.

గురువారం హైదరాబాద్ లోని సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎంపీ బలరాం నాయిక్, రామ సహాయం రఘుమారెడ్డి, ఎమ్మెల్యేలు రాజేందర్ రెడ్డి, మాధవరెడ్డితో కలసి మాట్లాడారు.

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ...2023 జూలై 15న వెలుగుమట్లలో నాటి బిఆర్ఎస్ ప్రభుత్వమే పేదల ఇండ్లను కూలగొట్టించిందని చెబుతూ నాడు కూల్చివేత సంఘటనల ఫోటోలను ప్రదర్శించారు.అంతేగాక వెలుగుమెట్లలో పేదలకు ఇండ్లు తిరిగి కట్టిస్తామని హామీ ఇచ్చి గాలికి వదిలేసింది. కానీ ఇందిరమ్మ ప్రభుత్వం హైకోర్టు ఉత్తర్వులకు అనుగుణంగా అక్కడ అక్రమంగా ఉన్న ఇండ్లను తొలగించడం జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సూచనల మేరకు అక్కడ అర్హులైన పేదలకు ఇంటి స్థలం, ఇళ్లు ఇస్తాం. పేదలే ఇందిరమ్మ ప్రభుత్వం పెటెంట్. ఈవిషయంలో నిజంగా పేదలపై బిఆర్ఎస్ బావ మరుదులు, ఫాంహౌస్ లో ఉండి కుట్రలు చేస్తున్న కేసీఆర్ వెంటనే స్పందించి కాళేశ్వరంలో దోచుకున్న, దాచుకున్న సొమ్ములో కొంత భాగాన్ని బయటకు తీసి పేదలకు ఇళ్లు కట్టించి పాప పరిహారం చేసుకోవాలని మంత్రి పొంగులేటి సూచించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్ట్‌ను కాదని కమీషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్ట్ ను చేపట్టి ఎనిమిదవ వింతగా ప్రచారం చేసుకుంది. వారి హయాంలోనే లక్షలాది కోట్ల ప్రాజెక్ట్ కట్టడం, అవినీతి కారణంగా బీటలువారడం కూడా జరిగింది. నాలుగేళ్లలో 168 టిఎమ్‌సీ నీరు ఇస్తామని చెప్పి దీనిలో 50 టిఎంసీల నీటిని సముద్రం పాలుచేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ బిఆర్ఎస్ కు ఎటీఎం గా మారిందన్న బిజేపీ నేతలు బిఆర్ఎస్ తో చేతులు కలిపారు. జస్టిస్ ఘోష్ కమీషన్ నివేదిక ఇచ్చినా, అసెంబ్లీలో తీర్మానం చేసి సిబిఐకి ఇచ్చినా ఇంతవరకు కేంద్రం కనీసం స్పందించలేదు.బిఆర్ఎస్ ప్రభుత్వం గతంలో వదిలేసిన ప్రాజెక్ట్ లను మేం పూర్తి చేస్తున్నాం. 16 నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీకి కేసీఆర్, బావ బావమరుదులు వచ్చి మాట్లాడాలి. వారు గతంలో ప్రతిపక్షానికి మాట్లాడే అవకాశం ఇవ్వలేదు. మేం కచ్చితంగా అవకాశం ఇస్తాం.వచ్చి మంచి సలహాలు, సూచనలు ఇవ్వాలి

## నేడు గుడిపాడు మోక్ష వెంకటేశ్వర స్వామి కళ్యాణం

పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం రామచంద్రపురం (గుడిపాడు)లో శ్యామల గోపాలన్ ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ చైర్మన్ ఎన్ .సురెష్ రేడ్డి ఆధ్వర్యంలో శ్రీ మోక్ష వేంకటేశ్వర స్వామి దేవస్థానం విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నారు.దీనిలో భాగంగా బుధవారం గుడిపాడు (రామచంద్రాపురం) గ్రామంలో శ్రీ మోక్ష వెంకటేశ్వర స్వామి వారి దేవాలయ దివ్య ప్రతిష్ట మహోత్సవంలో ఉదయం స్వామివారికి పంచగవ్య స్నపనము, కర్మాంగ స్నపనము పూజా కార్యక్రమాలు వేద పండితులచే నిర్వహించారు. అధిక సంఖ్యలో స్వామివారి భక్త మహాశయులు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## రూ 2 కోట్ల 5 లక్షల అక్రమ గంజాయి పట్టివేత



మండలంలోని చుంచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో నమ్మదగిన సమాచారం



మేరకు, చుంచుపల్లి పోలీసులు మరియు సిసిఎస్ పోలీసులు చుంచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనాలు తనిఖీలు నిర్వహిస్తుండగా, కొత్తగూడెం నుండి ఖమ్మం వైపు వెళుతున్న ఆర్ జె 09 జి డి 686 నెంబర్ గల కంటైనర్ ను ఆపి తనిఖీ చేయగా కొబ్బరి పీచు బండిల్స్ మధ్య 16 బ్యాగుల్లో408 కేజీల నిషేధిత గంజాయిని అక్రమంగా తరలిస్తున్నట్లు తేలింది. దీని విలువ సుమారు రూ 2 కోట్ల 5 లక్షల ఉంటుందని తెలిపారు. కంటైనర్ డ్రైవర్ తో పాటు ముగ్గురిని అదుపులో తీసుకొని విచారించగా చింతూరు అటవీ ప్రాంతంలో గంజాయిని కొబ్బరి పీచు బండిల్స్ మధ్యలో లోడ్ చేసుకొని ఇట్టి గంజాయిని కొనుగోలు చేసి మహారాష్ట్రకు తరలిస్తున్నట్లు తెలిపారు. అరెస్ట్ అయిన వారి వద్ద నుండి ఒక బైక్ తో పాటు, కంటైనర్ 4 సెల్ ఫోన్లు, 408 కేజీల గంజాయిని స్వాధీనం పరుచుకున్నట్లు తెలిపారు. నిషేధిత గంజాయిని కొనుగోలు చేసిన మరియు అమ్మిన వ్యక్తులపై కూడా కేసు నమోదు చేయడం జరుగుతుందని, వారి ఆస్తులను కూడా జప్తు చేయటం జరుగుతుందని తెలిపారు. అరెస్ట్ అయిన నలుగురు వ్యక్తుల వివరాలు: మహారాష్ట్ర రాష్ట్రానికి చెందిన ూా 1 సూర్యవంశం సంతోష్ూా 2 ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మహమ్మద్ ఉమర్, మల్కాన్ గిరి జిల్లాకు చెందిన ూా 3 దేబ్రత చక్రబర్తి, ఒరిస్సా రాష్ట్రానికి చెందినూా 4 నరత్తం రాయ్ అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. గంజాయి పట్టుకోవడంలో సిసిఎస్ ఇన్స్పెక్టర్ రమాకాంత్, ఎస్సైలు ప్రవీణ్, రామారావు, సిబ్బందిని మరియు చుంచుపల్లి ఎస్సైలు రవికుమార్, ఉమా, సిబ్బందిని ఎస్పీ రోహిత్ రాజ్ అభినందించారు. 2025 జనవరి నుండి ఇప్పటివరకు సుమారు 84 కేసులలో రూ 33 కోట్ల 44 లక్షల విలువగల 6688 కిలోల గంజాయి జిల్లా పోలీసులు స్వాధీనం చేసుకోవడం జరిగిందని, అంతేకాకుండా గంజాయి కేసులతో సంబంధం ఉన్న ముగ్గురు వ్యక్తులపై పిడి యాక్టులను నమోదుచేసి జైలుకు తరలించడం జరిగిందన్నారు. మరో ముగ్గురికి సంబంధించిన ఆస్తులను కూడా జప్తు చేయడం జరిగిందని తెలిపారు. మరి కొంతమందిపై పిడి యాక్ట్ నమోదు చేసేందుకు పోలీసులు జాబితాను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో డి.ఎస్.పి ఆదినారాయణ, చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, సిసిఎస్ ఇన్స్పెక్టర్ రమాకాంత్, ఎస్సైలు ప్రవీణ్, రామారావు, చుంచుపల్లి ఎస్సై రవికుమార్, లక్ష్మీదేవి పల్లి ఎస్సై రమణారెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హమాలీ కార్మికులకు మెరుగైన వసతులు కల్పించాలి

**-సివిల్ సప్లయిస్ అధికారికి సమస్యలు వివరించిన సిపిఐ బృందం**
**-జిల్లా అధికారి నుంచి సానుకూల స్పందన లభించింది**
**- సాబీర్ పాషా**



కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్) - జిల్లా పరిధిలోని సివిల్ సప్లయిస్ విభాగం, వేర్‌హౌస్ గోడౌన్లలో పనిచేస్తున్న హమాలీ కార్మికులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా నేతృత్వంలో జిల్లా సివిల్ సప్లయిస్ అడిషనల్ మేనేజర్ మహేష్ కు వినతిపత్రం సమర్పించారు, సమస్యలను అధికారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ..గోడౌన్లలో కార్మికులకు కనీస సౌకర్యాలైన రెస్ట్ షెల్టర్లు, సైకిల్ షెడ్లు అదేవిధంగా మరుగుదొడ్లు లేక హమాలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామని, పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా ఎగుమతి, దిగుమతి రేట్లను వెంటనే పెంచాలని కోరామని తెలిపారు. కార్మికుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిన సివిల్ సప్లయిస్ జిల్లా అధికారి, వీటిని త్వరితగతిన పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని సాబీర్ పాషా తెలిపారు. సమస్యలు పరిష్కారం కానిపక్షంలో ఆందోళనలు చేపడతామని, అవసరమైతే సమ్మె బాట పడతామని తెలిపారు. ప్రతినిధి బృందంలో కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి గెద్దాడు నగేష్‌తో పాటు హమాలీ కార్మిక సంఘం నాయకులు రాములు, రమణయ్య, దాము, సూరయ్య తదితరులు ఉన్నారు.

# పురుడు పోసుకున్న 800 ఏళ్ల నాటి దేవాలయం

**-నూతన శోభతో మోక్ష వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రతిష్ట విజయవంతం.**
**- వారం రోజులుగా వేదమంత్రాలతో ప్రతిష్టాపన ఉత్సవాలు.**
**-నల్ల సురేష్ రెడ్డి నేతృత్వంలో నూతనంగా రూపుదిద్దుకున్న నాటి మోక్ష వెంకటేశ్వర స్వామి ఆలయం.**









పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో 800 సంవత్సరాల నాడు కాకతీయ రాజులు నిర్మించిన శ్రీ మోక్ష వెంకటేశ్వర స్వామి ఆలయం శిథిలావస్థలో ఉండగా నల్ల సురేష్ రెడ్డి పాత ఆలయం స్థానంలోనే నూతనంగా ఎంతో సాంప్రదాయ బద్ధంగా నిర్మించిన ఆలయం ఘనంగా వేలాది భక్తుల జయ జయ ధ్వానాలతో వేదమంత్రాల సాక్షిగా ప్రతిష్టా కార్యక్రమం జరిగింది. గత వారం రోజుల నుండి రుత్వికల సమక్షంలో ప్రతిష్ట ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఆలయ ప్రతిష్ట సందర్భంగా గుడిపాడు గ్రామం వేలాదిమంది భక్తులతో నూతన శోభను సంతరించుకుంది. గురువారం నాడు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం మరియు ఉత్సవమూర్తులకు కళ్యాణోత్సవం ఘనంగా జరిగింది. ఆలయ కార్య నిర్వహణ అధికారి రజనీకుమారి నేతృత్వంలో ఆలయ నిర్మాత నల్ల సురేష్ రెడ్డి ప్రవల్లిక దంపతుల పూజా కార్యక్రమం పాటు యాగం ఉత్సవాలు ప్రతిష్టాపన కార్యక్రమం విజయవంతంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా శ్రీలంక దేశానికి చెందిన చీఫ్ జస్టిస్ పాల్గొన్నారు. శ్రీశ్రీశ్రీ త్రిదండి శట కోపముని రామానుజ జీయర్ స్వామి మంగళ శాసనములతో ప్రతిష్ట మహోత్సవం జరిగింది.వేలాదిమంది భక్తులకు అన్నదానం కార్యక్రమం జరిగింది. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సురేష్ రెడ్డి అన్ని వస్తువులు కల్పించి ఆలయానికి నూతన శోభను సమకూర్చారు. స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా ,కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్ మూడ్ గణేష్, మాజీ ఇల్లందు ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, మున్సిపల్ కార్పొరేటర్ విశ్వంశెట్టి విశ్వేశ్వరరావు, వెంకటేశ్వర స్వామి గుట్ట ఆలయ ట్రస్టు అధ్యక్షులు కొత్త వెంకటేశ్వరరావు, రామకృష్ణారెడ్డి, వెంకటేశ్వర రెడ్డి పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య





**ఇల్లందు సూర్య ఆర్సి (మేజర్ న్యూస్)-**
ప్రభుత్వ సహాయంతో స్థానిక 18 వ వార్డులో ఇందిరమ్మ గృహాన్ని నిర్మించుకున్న రాచకొండ సత్యవతి అనే లబ్ధిదారిని ఇంటికి వెళ్లిన శాసనసభ్యులు కోరం కనకయ్య ఆ కుటుంబ సభ్యుల కోరిక మేరకు నూతన గృహాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ ఎన్నికల్లో చేసిన వాగ్దానం మేరకు ఇల్లు లేని పేద ప్రజలకు ఇందిరమ్మ ఇళ్ళను కట్టించడం జరిగిందని, మొదటి దశ లో దాదాపు ఇండ్లన్నీ పూర్తి అయినాయని అన్నారు. ఏప్రిల్ నెలలో మరికొన్ని ఇండ్లను మంజూరు చేయడం జరుగుతుందని, ఈ ప్రక్రియ నిరంతరం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు. ఇల్లు రాలేదని ఎవరు బెంగ పెట్టుకోవద్దని, అంచలంచెలుగా అర్హత కలిగిన లబ్ధిదారులకు అందరికీ ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కోరం పాల్గొనగా ఆయన వెంట మున్సిపాలిటి చైర్ పర్సన్ దొడ్డా కిరణ్ మిత్ర డానియల్,వైస్ చైర్మెన్ పెండేల రాజు,నాయకులు మడుగు సాంబమూర్తి,టౌన్ ప్రెసిడెంట్ దొడ్డా డానియల్,బోళ్ళ సూర్యం, కౌన్సలర్స్ సైదిమియా,అజ్మీర వంశీ,రాధ కమల్ కోరి,గొపగాని రాజు, స్వరూప రవిశంకర్,గందె పద్మ సదానందం,మెరుగు కార్తీక్, రంప రమ్య జాన్సన్,నీరుడు ఉపేంద్ర శివలాల్, సోనిభాయ్ సుదర్శన్ కోరి, జాఫర్,నీలపు రమేష్,కొర్లపాటి కిరణ్, శృతి రమేష్ స్థానిక నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పందిళ్ళ వెంకటేశ్వర్లు, మేకల మల్లేష్ యాదవ్, పల్లెర్ల చంద్రశేఖర్, గంజి శంకర్, జగన్నాథం, స్వాతి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక టిప్పర్ పట్టివేత

**అశ్వరావుపేట టౌన్ సూర్య (మేజర్ న్యూస్ )**
అశ్వరావుపేట జంగారెడ్డిగూడెం రోడ్డు నందు పోలీసుల తనిఖీలో భాగంగా జంగారెడ్డిగూడెం రోడ్డు నుండి వస్తున్న అనుమానాస్పద టిప్పర్ లారీని ఏపీ 39 టీ ఎఫ్ 4891 నూ తనిఖీ చేయగా ఇటువంటి అనుమతులు లేకుండా ఆంధ్రా నుండి అక్రమ ఇసుక రవాణా చేస్తున్నట్లు తెలిసింది. ఈ క్రమంలో డ్రైవర్ను అదుపులోకి తీసుకొని విచారించగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కొవ్వూరు ర్యాంపు నుండి ఇసుక లోడ్ చేసుకుని తెలంగాణ రాష్ట్రం సత్తుపల్లి కి అధిక ధరకు విక్రయిస్తున్నట్లు పోలీసుల విచారణలో డ్రైవర్ తెలిపాడు. అట్టి లారీని సీజ్ చేసి తదుపరి చర్యల నిమిత్తం మైనింగ్ డిపార్ట్మెంట్ హ్యాండ్ ఓవర్ చేసినట్టు ఎస్హెచ్ఓ తెలియజేశారు.



# పాలనలో నూతన ఒరవడి

**-మున్సిపల్ కమిషనర్ నాగరాజుతో వార్డులో పర్యటించిన దండాబత్తుల ఆదిలక్ష్మి**
**-ప్రతిసమస్య మున్సిపల్ కమిషనర్కు చూపించిన 16వ వార్డు కౌన్సిలర్**
**-అనుభవంతో తోటి వారికి ఆదర్శంగా నిలుస్తున్న ఆదిలక్ష్మి**





అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్) అశ్వారావుపేట మున్సిపాలిటీ 16వ వార్డు కౌన్సిలర్ దండాబత్తుల ఆదిలక్ష్మి తన వార్డు అభివృద్ధికై,సమస్యల పరిష్కారానికై అహర్నిశలు శ్రమిస్తున్నారు అనటంలో ఎటువంటి సందేహం లేదు.ప్రమాణ స్వీకారం అనంతరం ప్రతి రోజు దండాబత్తుల ఆదిలక్ష్మి వార్డులో పర్యటించడం,ప్రజలతో మమేకమవ్వటంమే కాక,నూతన ఫెన్షన్ కావాల్సిన వారు,రేషన్ కార్డులు లేని వారి వివరాలు సేకరించి స్వయానా ఆమెనే అప్లికేషన్లు పూర్తి చేసుకున్నారు. అధికారులతో సంప్రదింపులు జరిపి,వారినే స్వయంగా సమస్యలు వివరించి,అందులో భాగంగా మున్సిపల్ కమిషనర్ బి నాగరాజు తో పాటుగా 16వ వార్డులో పర్యటించి,ప్రతి సమస్యను వారికి చూపించి,అనంతరం సమస్యల పరిష్కారం కోసం ఆయనతో దండాబత్తుల ఆదిలక్ష్మి సుదీర్ఘంగా చర్చలు జరిపారు.సాక్ష్యాత్తు ఇది చూసిన ప్రజలు ఆపార అనుభవం వుండి, 3సార్లు వార్డు మెంబర్, ఇప్పుడు కౌన్సిలర్ ఈ అనుభవమే ఇంతలా సమస్యల పరిష్కారం కొరకు,ప్రజా ప్రయోజనాల కోసం,వార్డు అభివృద్ధి కోసం కష్టపడుతున్నారు అని బహిరంగంగా చర్చించుకుంటున్నారు.

**-ట్రాన్స్ఫార్మర్ స్థానాన్ని మార్చాలి నూతన కరెంటు స్తంబాలు కావాలి**

16వ వార్డులో ఉన్న ట్రాన్స్ఫార్మర్ క్రిందికి ఉంది.జనాలు సంచరించే ప్రదేశం నుండి మార్చాలని, స్తంబాలు చాలా వరకు పురాతనమైనవి.వాటికి వైర్లు కూడా కిందికి వ్రేలాడుతూ,చాలా ఇబ్బందికర పరిస్థితి వున్నందున సంబంధిత విద్యుత్ అధికారులతో సంప్రదించి వాటి స్థానంలో నూతన స్తంబాలు నిర్మించి,వైర్లు వీలైనంత ఎత్తులో ఉంచాలి,వీధి లైట్లపై ప్రత్యేక శ్రద్ధ ఉంచి,ఎప్పటికప్పుడు లైట్లు అగ్గకుండా వెలిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ విషయాలు ఎమ్మెల్యే,మరియు చైర్మన్,వైస్ చైర్మన్ దృష్టిలో ఉన్న అంశాలు అని వివరించారు.

**-పారిశుధ్యం, డ్రైన్లు పై ప్రత్యేక దృష్టి పెట్టండి**

పారిశుధ్య కార్యక్రమాలు, డ్రైన్ల పూడిక తీసేవిషయంలో ప్రత్యేక దృష్టి పెట్టవాల్సిందిగా కోరారు.అదే విధంగా 16వ వార్డులో ప్రతి రోజూ ప్రతి వీధిలో నిరంతరం పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి,ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాల్సిందిగా మున్సిపల్ కమిషనర్ ను కోరారు.

-ఎండాకాలం నీటి ఎద్దడి రాకుండా చూడండి

ఎండాకాలం వస్తున్నందువలన నీటి ఎద్దడి తలెత్తకుండా నీటి సౌకర్యం కల్పించాల్సిందిగా మున్సిపల్ కమిషనర్ బి నాగరాజు ను దండాబత్తుల ఆదిలక్ష్మి కోరారు.

# రోడ్డు భద్రత నిబంధన కాదు

**-ప్రతి ప్రాణాన్ని కాపాడే బాధ్యత**
**హెల్మెట్, సీట్ బెల్ట్, వేగ నియంత్రణ,**
**-మద్యం నిషేధం ప్రమాదాల నివారణకు తప్పనిసరి నియమాలు....**
**-రోడ్డు భద్రత పై ప్రత్యేక అవగాహన**
**-భద్రాచలం ఏ ఎస్ పి విక్రమ్ కుమార్ సింగ్...**





భద్రాచలం ఆర్ సి సూర్య (మేజర్ న్యూస్ )-రోడ్డు ప్రమాదాలు సమాజానికి తీవ్రమైన సవాల్గా మారుతున్న ఈ సమయంలో, భద్రాచలం పట్టణం కేంద్రంలోని ఫంక్షన్ హాల్ యందు ట్రాఫిక్ నిబంధనలు మరియు రోడ్డు భద్రతపై భద్రాచలం పోలీసుల ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు, వాహనదారులకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భద్రాచలం ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్ హాజరై ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన రోడ్డు నిబంధనలు ఉద్దేశించి మార్గదర్శక ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రోడ్డు భద్రత అనేది కేవలం చట్టపరమైన అంశం కాదని, అది ప్రతి కుటుంబాన్ని కాపాడే జీవన విధానమని పేర్కొన్నారు. “ఒక చిన్న తప్పిదం ఎన్నో కుటుంబాలను దుఃఖంలో ముంచుతుంది. అందుకే నిబంధనలు కచ్చితంగా పాటించడం ప్రతి పౌరుడి కర్తవ్యం“ అని స్పష్టం చేశారు.“ఒక్క క్షణం నిర్లక్ష్యం... జీవితాంతం నష్టం“ట్రాఫిక్ సంకేతాలు, సిగ్నల్స్, జీబ్రా క్రాసింగ్ ప్రాముఖ్యత, వేగ పరిమితులు వంటి అంశాలను వివరంగా తెలియజేశారు. హెల్మెట్ ధరించకపోవడం వల్ల జరిగే తలగాయాలు, సీట్విబె ల్ట్ వాడకపోవడం వల్ల కలిగే ప్రాణనష్టం,మద్యం సేవించి వాహనం నడపడం వల్ల జరిగేప్రమాణాలు, మొబైల్ ఫోన్ వినియోగం వల్ల కలిగే ప్రమాదకర పరిణామాలను ఉదాహరణలతో వివరించారు.

ముఖ్యంగా అతివేగం మరియు నిర్లక్ష్య డ్రైవింగ్ ప్రధాన ప్రమాణాలకు కారణమవుతున్నాయని హెచ్చరించారు. కాబట్టి వారు రోడ్డు భద్రత విషయంలో మరింత అప్రమత్తంగా ఉండి.ఇతరులకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. వాహన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్, ఫిట్నెస్ సర్టిఫికెట్ ఎప్పటికప్పుడు సక్రమంగా ఉంచుకోవాలని,చట్టాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పదని తెలిపారు. కార్యక్రమం ముగింపులో నిర్వాహకులు రోడ్డు భద్రత అవగాహన తరగతులు ఇలాంటి అవగాహనలు ఉద్యోగుల్లో భావాన్ని పెంపొందించడమే కాకుండా రోడ్డు ప్రమాదాల తగ్గింపుకు దోహదపడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా “రోడ్డు భద్రత మనందరి బాధ్యత“అనే సందేశం బలంగా ప్రతిధ్వనించింది. ప్రాణ రక్షణకు నిబంధనలు పాటింపే ప్రధాన మార్గమని స్పష్టమైన అవగాహనతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.ఎంతో ఓపికగా కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించిన భద్రాచలం ఏ ఎస్ పి వి క్రాంతికుమార్ సింగ్ కు సిఐ నాగరాజు, అభినందనలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ తిరుపతిరావు, మహిళ ఎస్సై స్వప్న, విజయ, ఎస్ఐ సతీష్ ఎం వి ఐ అధికారులు, పోలీసు సిబ్బంది, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు..

## మోక్ష వేంకటేశ్వర స్వామికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పణ



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్). మండల కేంద్రంలోని ప్రముఖ వైష్ణవాలయం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో గురువారం తలంబ్రాల బియ్యాన్ని మహిళలు కలిపారు. ఈ సందర్భంగా ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ మాట్లాడుతూ పాల్వంచ సమీపంలోని గుడిపాడు లో నూతనంగా శ్రీ మోక్ష వెంకటేశ్వర స్వామి ఆలయ పునర్ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారని, ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా జరిగే స్వామివారి కల్యాణానికి శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయం తరఫున పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పణ చేస్తున్నామని తెలిపారు. ఈ రెండు దేవాలయాలను కాకతీయులచే ప్రతిష్ట చేయించబడ్డాయని కనుక ఆలయాల్లో జరిగే స్వామివారి వార్షిక కళ్యాణ వేడుకకు తలంబ్రాలు, పట్టు వస్త్రాలను ఒక దేవాలయం నుండి మరొక దేవాలయానికి సమర్పణ చేసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో హరిహర ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, శివాలయం పునర్నిర్మాణ వ్యవస్థాపకులు మారగాని శ్రీనివాసరావు, సర్పంచ్ లాకావత్ లక్ష్మి, ఉపసర్పంచ్ మారగాని అశోక్, శివాలయం చైర్మన్ మల్లెల నరసింహారావు దంపతులు, ఆలయ సిబ్బంది, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి జిల్లా నూతన కలెక్టర్ అంకిత్ కు శుభాకాంక్షలు తెలిపిన దొండపాటి శ్రీనివాసరావు(వాసు)

జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన అంకిత్ ను కాంగ్రెస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు దొండపాటి శ్రీనివాసరావు (వాసు) మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించిన అంకిత్ కు వాసు అభినందనలు తెలుపుతూ పూల బొకే అందించారు.ఈ కార్యక్రమంలో రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.



# సకాలంలో ఆదుకున్న 108 సిబ్బంది

## త్రుటిలో తప్పిన ప్రమాదం.



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

మండల పరిధిలో తాళ్లమడ పెట్రోల్ బంకు వద్ద గురువారం నాడు లారీ మరియు ద్విచక్ర వాహనం యాక్సిడెంట్ అయింది. ద్విచక్ర వాహనదారుడు చీకటి ముత్తయ్య 70 సంవత్సరములు పెట్రోల్ బంకు లోకి వెళుతుండగా అశ్వరావుపేట వైపు వెళుతున్న లారీ ఢీకొట్టడంతో ఎడమ కాలు విపరీతమైన రక్తస్రావంలో అయ్యింది . అదే సమయంలో సమాచారం అందుకుని సంఘటన స్థలానికి చేరుకున్న సత్తుపల్లి 108 సిబ్బంది ఈ ఏం టీ ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ గొల్లమందల కృష్ణ. పైలట్ ఏకాంత్, ముందుగా రక్తస్రావాన్ని అరికట్టి. ఆక్సిజన్ అందిస్తూ, ఇంజక్షన్ అందిస్తూ, స్ప్లింటింగ్ చేస్తూ ధైర్యం చెబుతూ, సత్తుపల్లి ఆసుపత్రికి తరలించారు. సకాలంలో స్పందించిన సత్తుపల్లి 108 సిబ్బందిని తాళ్లమడ గ్రామస్తులు ప్రయాణికులు, పెట్రోల్ బంక్ సిబ్బంది, ఖమ్మం జిల్లా108 మేనేజర్ అవులూరి. దుర్గాప్రసాద్ గారు, మూడు జిల్లాలను నిరంతరం పర్యవేక్షణ చేస్తున్న ప్రోగ్రామ్ మేనేజర్ షేక్. నజీరుద్దీన్ అభినందించారు.

# వైద్య రంగంలో కృత్రిమ మేధ పాత్ర పై యస్.బి.ఐ.టి.లో వర్క్‌షాప్

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**



కృత్రిమ మేధ వైద్య రంగం పనితీరును పూర్తిగా మార్చివేసిందని కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. గురువారం కళాశాల ఆవరణలో నిర్వహించిన వర్క్‌షాప్‌ను ఉద్దేశించి ప్రసంగిస్తూ వైద్య పరీక్షలలో, ఇమేజ్ అనాలసిస్, రోబోటిక్ సర్జరీ, రోగ నిర్ధారణ పరీక్షలు వంటి ఆధునిక, సాంకేతిక సహాయాన్ని కృత్రిమ మేధ అందిస్తుందని తెలిపారు. వర్క్‌షాప్‌నకు ముఖ్య అతిధిగా విచ్చేసిన ప్రొ॥ డా॥ ప్రమోధపాత్రో ను విద్యార్థుల సమక్షంలో ఘనంగా సత్కరించారు. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ అండ్ మేషీన్ లెర్నింగ్) విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన వర్క్‌షాప్ విద్యార్థులకు ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ పై మక్కువతో పాటు వినియోగం పై ఆవగాహానా కలిగిస్తుందని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా॥ జి. ధాత్రి తెలిపారు. వివిధ ఎక్స్‌రేలు, ఎం.ఆర్.ఐ., సి.టి. స్కాన్ మరియు ఫాధాలజీ రిపోర్టులను విశ్లేషించి కచ్చితమైన వైద్యాన్ని సూచించటంలో ఎ.ఐ. ఉపయోగపడుతుందని తెలిపారు. వ్యక్తి ఆరోగ్య పరీక్షలు, వ్యక్తిగత అలవాట్లను సేకరించి జన్యుపరంగా సంక్రమించే వ్యాధులను గుర్తించవచ్చని కళాశాల వైస్‌చైర్మన్ కె. శ్రీచైతన్య అభిప్రాయపడ్డారు. ముఖ్య అతిధి డా॥ ప్రమోధపాత్రో మాట్లాడుతూ కొత్త ఔషధాల తయారీలలో గతంలో జరిగిన జాప్యాన్ని కృత్రిమ మేధ ద్వారా త్వరగా అభివృద్ధి చేసి వినియోగంలోకి తీసుకురాగల మని కోవిడ్ మహమ్మారిని ఉదహరిస్తూ తెలిపారు. రోబోటిక్ సర్జరీ ద్వారా రోగికి తక్కువ సమయంలో తక్కువ నష్టంతో త్వరగా కోలుకునే అవకాశాన్ని ఎ.ఐ. అందిస్తుందని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డా॥ జి. రాజ్‌కుమార్ ప్రసంగిస్తూ ఎ.ఐ. ప్రస్తుతం వ్యక్తి ధరించే వస్తువు రూపంలో మనిషిలో అంతర్భాగమైందని తెలిపారు. హార్ట్‌రేట్, రక్తపోటు, ఆక్సిజన్ లెవల్స్ వంటి నిరంతర డేటాను సేకరించి విశ్లేషించడంలో ఎ.ఐ. పాత్ర అద్భుతమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా॥ ఎ.వి.వి. శివ ప్రసాద్, సి.యస్.ఈ. (ఎ.ఐ. అండ్ ఎమ్.ఎల్) విభాగపు అధిపతి డా॥ కె. స్ఫూర్తి, వర్క్‌షాప్ కోఆర్డినేటర్ ఎ. మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.



# భూదాన్ భూములను ఇళ్లను కూల్చివేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

## – వెంటనే పేద ప్రజలకు ఇల్లు కట్టించి ఇవ్వాలి తోట రామారావు డిమాండ్





**ఖమ్మ టౌన్ సూర్య న్యూస్**



ఖమ్మం వచ్చిన బి.ఆర్.ఎస్ మాజీ మంత్రి కేటీఆర్ ఈరోజు ఖమ్మం వచ్చిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా బి.ఆర్.ఎస్ జిల్లా నాయకులు తోట రామారావు స్థానికలి అంబేద్కర్ ఫంక్షన్ హాల్ నందు భూదాన్ భూములను ఇళ్లను కూల్చివేసిన కాంగ్రెస్ ప్రభుత్వం, బీ.ఆర్.ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇదే స్థలంలో మీకు ఇల్లు కట్టించాలని కె.టి.ఆర్ కు చెప్పాను అని ఇందిరమ్మ రాజ్యం అంటే ఇళ్లు కూలగొట్టడమాఅని శత్రుదేశం మీద దండ యాత్రకి పోయినట్లు 4000 మంది పోలీసులతో మీ మీద దాడి చేశారు – ఈ సందర్భంగా విమర్శించినాడు

# పేద ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట

## -ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్.

## -ప్రభుత్వ ఆసుపత్రికి వైద్య పరికరాలు అందజేత

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ప్రజా ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సారించి పేద ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేసిందని శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్ట రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ గురువారం పెనుబల్లి మండలంలో పర్యటించారు. పెనుబల్లి మండల కేంద్రంలోని నూతనంగా నిర్మించిన పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించారు. సత్తుపల్లి సింగరేణి వారి సహకారంతో పెనుబల్లి నూతన ప్రభుత్వ ఆసుపత్రి లో రూ. 7లక్షలు సింగరేణి నిధులతో ఆపరేషన్ బెడ్లు, డెంటల్ యూనిట్, ఇతర వైద్య పరికరాలను ఆసుపత్రికి అందజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వీరభద్ర నాయక్, ఆసుపత్రి సూపెరడెంట్ కిరణ్ , డాక్టర్ వరుణ్, డాక్టర్ రంజిత్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, చీకటి రామారావు, ఏఎంసి చైర్మన్ భాగం నీరజ, వైస్ చైర్మన్ రాజబోయిన కోటేశ్వరరావు, కర్రి సత్యనారాయణ, వంకాయలపాటి పవన్ కుమార్, మేకతొట్టి కాంతయ్య, వేముల కృష్ణయ్య, దొంతు మాధవరావు, మిట్టపల్లి కిరణ్ కుమార్, గాయం రమేష్, వంగ నిరంజన్, ఆదినారాయణ, ఆసుపత్రి డెవలప్మెంట్ కమిటీ, ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్స్, మెడికల్ ఆఫీసర్స్, హాస్పిటల్ సిబ్బంది, పాల్గొన్నారు.

# రోడ్డు నిబంధనలు పాటిస్తూ.. సురక్షితమైన ప్రయాణం సాగించాలి

## : ఎస్సై కారేపల్లి



**ఖమ్మం (సూర్య బ్యూరో):** రోడ్డు నిబంధనలు పాటిస్తూ సురక్షితమైన ప్రయాణం సాగించాలని కారేపల్లి ఎస్సై గోపి అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల్లో భాగంగా పోలీస్ శాఖ నిర్వహిస్తున్న రెండోవ విడత అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి పర్యవేక్షణలో కారేపల్లిలో ఆటో డ్రైవర్లకు,వాహనదారులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. అతివేగం.. మద్యం మత్తు.. ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనతో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, దీంతో రహదారులు నెత్తురోడుతుండగా విలువైన ప్రాణాలు కోల్పోయి, బాధిత కుటుంబాల్లో విషాదం అలుముకుంటోందని అన్నారు. రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణపై పోలీస్ శాఖ జిల్లాలో దృష్టి సారించిందని పేర్కొన్నారు. రోడ్డు భద్రత అనేది పోలీసుల ఒక్కరి బాధ్యత కాదని, సమాజం మొత్తంగా ముందుకు వస్తేనే ప్రమాదాలను తగ్గించగలమని అన్నారు. 'అరైవ్ అలైవ్' ఒక ఉద్యమంగా మారాలని అన్నారు. ఈ కార్యక్రమాన్ని కేవలం ఒక అవగాహన కార్యక్రమంగా కాకుండా, ప్రజా ఉద్యమంగా మార్చాలన్నదే పోలీస్ శాఖ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రతి వ్యక్తి ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, ఇతరులను కూడా ప్రోత్సహిస్తేనే నిజమైన మార్పు సాధ్యమవుతుందని అన్నారు.

# రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని

## వైరా ఏసీపీ సారంగపాణి అన్నారు





**ఖమ్మం (సూర్య బ్యూరో):** రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల్లో చైతన్యం కల్పించాలనే ఉద్దేశంతో బోనకల్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో "అరైవ్ అలైవ్ క్యాంపెయిన్--2026" (ఫేజ్–2) కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా హాజరైన వైరా ఏసీపి వాహనదారులకు రోడ్డు నియమాల ప్రాముఖ్యతను వివరించారు. ముఖ్యంగా డ్రంక్ అండ్ డ్రైవ్ కారణంగా జరిగే ప్రమాదాలు, కుటుంబాలపై పడే ప్రభావం, చట్టపరమైన చర్యలు, ప్రాణనష్టం వంటి అంశాలను నొక్కి చెప్పారు. మద్యం సేవించి వాహనం నడపడం వల్ల క్షణిక నిర్లక్ష్యం జీవితాంతం బాధకు దారితీస్తుందని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారు ప్రయాణికులు సీటు బెల్ట్ ధరించడం తప్పనిసరని, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, మొబైల్ వాడకం, సిగ్నల్ జంపింగ్, ఓవర్ స్పీడ్, ఓవర్ లోడింగ్ నివారించాలన్నారు. ఎల్లప్పుడూ ఎడమ వైపున ఉంటూ, జీబ్రా క్రాసింగ్ ఉపయోగించాలని తెలిపారు. కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ మధు , ఎస్సై వెంకన్న పాల్గొన్నారు.

# ఘనంగాసాయిస్ఫూర్తికి ఓణీల అలంకరణ వేడుక




**వైరా సూర్య ఆర్ సి :--**

వైరాలోని కామిశెట్టి కళ్యాణమండపం నందు గురువారంసరిపుడి రాము మౌనిక దంపతుల కుమార్తె సాయిస్ఫూర్తికి ఓణీ అలంకరణ వేడుక ఘనంగా నిర్వహించారు అతిథులు బంధువులు స్నేహితులు చిరంజీవి సాయిస్ఫూర్తిని ఆశీర్వది ంచారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ టి పి సి సి ప్రధానకార్యదర్శి కట్ల రంగారావు ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాప మురలీకృష్ణ తోటకూర శ్రీకాంత్ గంగవరపు కిషన్ రాయి కట్ల నాగరాజు కట్లశ్రీకాంత్ పోలూరి సైదులు పుప్పాల అనంతరామయ్య నల్లమోతు లక్ష్మీనారాయణ మాదినేని దుర్గా ప్రసాద్ సునీత దంపతులు మాదినేని లక్ష్మణరావు నాగరాణి దంపతులు వై బుచ్చి రామారావు శ్రీదేవి దంపతులు తాతయ్య నాయనమ్మ సరిపుడి నరసింహారావు లక్ష్మి అమ్మమ్మ పత్తిపాక లక్ష్మి తదితరులు ఆశీర్వదించారు..

# ఏదులాపురంలో క్రికెట్ కిక్..

## - మార్చి 1 నుంచి పాలేరు స్థాయి పరుగుల పండగ
## - కరుణగిరి యూత్ ఆధ్వర్యంలో క్రీడా సంబరం




**ఖమ్మం రురల్ సూర్య మేజర్ న్యూస్ :**

పాలేరు నియోజకవర్గ క్రికెట్ ప్రేమికులకు పండుగలాంటి వార్త! ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని కరుణగిరి యూత్ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించేందుకు సర్వం సిద్ధమైంది. మార్చి 1వ తేదీ నుంచి ఏదులాపురం కరుణగిరిలోని కేంద్రీయ విద్యాలయం రోడ్డు మైదానంలో ఈ పోటీలు ప్రారంభం కానున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లోని అద్భుతమైన ప్రతిభ కలిగిన క్రీడాకారులను వెలికితీసేందుకే ఈ మెగా టోర్నీని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

**ఎనిమిది ఓవర్ల పోరు**

ఈ పోటీలు అత్యంత ఉత్కంఠభరితంగా 8 ఓవర్ల ఫార్మాట్‌లో సాగనున్నాయి. పాలేరు నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన జట్లు పాల్గొని తమ సత్తా చాటాలని నిర్వాహక కమిటీ ఆహ్వానం పలుకుతోంది. టోర్నీలో విజేతలుగా నిలిచిన జట్లకు భారీ నగదు పురస్కారాలను ప్రకటించారు. ప్రథమ విజేతకు రూ. 25,000, ద్వితీయ విజేతకు రూ. 15,000 మరియు తృతీయ విజేతకు రూ. 10,000 నగదు బహుమతులు అందజేయనున్నారు.

**క్రమశిక్షణతో కూడిన క్రీడా స్ఫూర్తి**

ఈ పోటీలలో పాల్గొనే జట్లు రూ. 799 ఎంట్రీ ఫీజుగా చెల్లించాలని, ప్రతి క్రీడాకారుడు తప్పనిసరిగా గుర్తింపు కార్డు కలిగి ఉండాలని సూచించారు. మ్యాచ్ ప్రారంభానికి 30 నిమిషాల ముందే జట్లు మైదానానికి చేరుకోవాలని, అంపైర్ల నిర్ణయమే తుది నిర్ణయమని స్పష్టం చేశారు. ఆసక్తి గల జట్లు ఇతర వివరాల కోసం పి. సంపత్ (99121 89317), జి. శ్రీకాంత్ (9908858329), నాయుడు (94900 259 82), పవెల్ (9100545354) నంబర్లలో సంప్రదించాలని కోరారు. ఏదులాపురం ప్రాంత క్రీడాభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి క్రీడాకారులను ఉత్సాహపరచాలని కరుణగిరి యూత్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.

# ఏసు మార్గం అనుసరణీయం..

## - మానవత విశ్వాస సమాజము
## -వ్యవస్థాపకులు మోజేష్ చౌదరి
## - ఆటోనగర్లో ఘనంగా నూతన మందిర ప్రతిష్టాపన

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**

ఏసు మార్గం అనుసరణీయమని మానవతావిశ్వాస సమాజము వ్యవస్థాపకులు గుల్లపల్లి మోజేష్ చౌదరి అన్నారు. గురువారం ఎదులాపురం మున్సిపాలిటీ, 30 వ డివిజన్లోని ఆటోనగర్ కాలనీలో జీసస్ క్రైస్ట్ నూతన మందిర ప్రతిష్టాపన ఘనంగా జరిగింది. తొలుత దైవ సందేశకులు, విశ్వాసుల నడుమ ఆలయాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడుతూ... యూట్యూబ్, సోషల్ మీడియాలతో అసత్య ప్రచారాలను చేస్తూ... ఓ పక్క క్రిస్టియానిటీ, మరో పక్క దైవజనులపై అనేక ఆరోపణలు చేస్తుండటం బాధాకరమన్నారు. ఏసు మార్గం ఎంతో అత్యున్నత కలిగి ఉన్నదని, ఈ మార్గంలో ఉండి తప్పుడు వ్యవహారాలకు పాల్పడితే కచ్చితంగా దేవుని ముందు శిక్షింపబడతారన్నారు. అంతేకానీ అసత్య ప్రచారాలు, రాజకీయ వ్యాఖ్యలతోను ఖ్యాతిని తగ్గించలేరు అన్నారు. ఆ దేవుడు చూపిన విధంగానే శాంతి ,సేవా, భావాన్ని తప్పకుండా పెంపొందిస్తామన్నారు. దేవుడు మీద మనం ఉంచుకునే విశ్వాసమే ఉన్నతంగా జీవించేలా చేస్తుందని ఉద్ఘాటించారు. నూతనంగా చర్చ్ నిర్మాణం చేసిన పాస్టర్ చల్లగుండ్ల రమేష్ బాబును అభినందించారు. ఈ





ఆలయం విశ్వాసులతో జ్ఞానాన్ని బోధించే కేంద్రంగా కీర్తించబడుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలోదైవ సందేశకులు ఎం బిషప్ జాకబ్ ,శ్రీ ఏర్పుల ప్రభాకర్ రావు , కె సాల్మన్ రాజు ,ఎనోష్ కుమార్ , సిరిగిరి యోహాను , ఎం రవి కుమార్, ఈ . భాస్కర్, బీవీ రత్నం, పాల్ సంజీవరావు , ఎలీషా శ్రీనివాస్, బి . పాల్, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, కౌన్సిలర్లు దండి రంగారావు , దండి శ్రీజ పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య టెక్నో స్కూల్, మామిళ్లగూడెం బ్రాంచ్‌లో ప్రీ-ప్రైమరీ విద్యార్థుల క్రీడా సంబరాలు







**ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్**

ఖమ్మం పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్, మామిళ్లగూడెం బ్రాంచ్ లో ప్రీ-ప్రైమరీ విద్యార్థుల క్రీడా సంబరాన్ని ఆనందోత్సాహాలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా. డి. పి. సి. రావు, అసోసియేట్ ప్రొఫెసర్ (రిటైర్డ్), డిస్ట్రిక్ట్ ఎగ్జిక్యూటివ్ సర్వీస్ కోఆర్డినేటర్, Lions International -- డిస్ట్రిక్ట్ 320జు హాజరై చిన్నారులను ఉత్సాహపరిచారు.చిన్నారుల శారీరక దృఢత్వం, ఆత్మవిశ్వాసం మరియు నైపుణ్యాలను పెంపొందించడమే ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యంగా నిలిచింది. వివిధ సరదా ఆటలు నిర్వహించగా పిల్లలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. తల్లిదండ్రులు-పిల్లలు కలిసి పాల్గొన్న ఆటలు కార్యక్రమానికి మరింత ఆకర్షణను తీసుకొచ్చాయి.గెలుపొందిన విద్యార్థులు మరియు పాల్గొన్న తల్లిదండ్రులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం తల్లిదండ్రుల సహకారానికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం చేతన్, ప్రిన్సిపల్ నీరజ, ప్రీ-ప్రైమరీ అకాడమిక్ కోఆర్డినేటర్, ప్రీ-ప్రైమరీ ఇన్‌చార్జ్ గీత,PET రమేష్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# దేశ ప్రయోజనాలు కాపాడటంలో విఫలమైన ప్రధానమంత్రి మోడీ రాజీనామా చేయాలి

## - మూడోవ రోజు నిరసనలో వేజండ్ల

**ఖమ్మం ప్రతినిధి సూర్య(మేజర్ న్యూస్)**

ప్రపంచ దేశలలో మన భారత దేశ ప్రయోజనాలు కాపాడటంలో ప్రధాని నరేంద్ర మోడీ విఫలమై రాజకీయంగా ఎదగకుండా ప్రశ్నించే కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకత్వాన్ని అణిచివేయాలని చూస్తున్న మోది రాజీనామా చేయాలని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు వేజశీడ్ల సాయి కుమార్ డిమాండ్ చేసారు.న్యూ ఢిల్లీలో జరిగిన సమ్మిట్ లో ప్రశ్నించిన నేషనల్ యూత్ అధ్యక్షులు ఉదయ భాను ఛిబ్ ను అక్రమ అరెస్టు చేసిన విషయంపై బిజెపికి వ్యతిరేకంగా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టిన శాంతియుత నిరసన కార్యక్రమాలు గురువారశీ 3వ రోజుకు చేరింది.నిరసన లో పాల్గొన్న వేజశీడ్ల సాయి కుమార్ మాట్లాడుతూ చైనా మార్కెట్లో కేవలం మూడు లక్షల రూపాయలకు దొరికే ఒక రోబోని తీసుకువచ్చి 350 కోట్లు ఖర్చుపెట్టి భారతదేశంలో తయారు చేసినట్టు ప్రపంచ దేశాల ప్రతినిధుల ముందు




ప్రదర్శించి భారత దేశ పరువును నిలువెత్తు తీశారని,అది కూడా భారత దేశ రాజధాని న్యూఢిల్లీలో జరుగుతున్న ఏఐ సమ్మిట్ లో పాల్గొన్న పలు దేశ ముఖ్యులు ముందు ఈ విధంగా ప్రదర్శించి భారతదేశం పరువును తీసినందుకు గాను ప్రశ్నించిన అఖిల భారత యువజన అధ్యక్షులు ఉదయ్ భాను,యూత్ నాయకులను అరెస్టు చేయడం బిజెపి పార్టీ పాలకులు చేస్తున్న నియంత పాలనకు నిదర్శనమనీ ఆయన మండిపడ్డారు.ఉదయభాను చిబ్ వెంటనే వెంటనే విడుదల చేయకపోతే తీవ్రమైన ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా సాయి కుమార్ బిజెపి ప్రభుత్వాన్ని వెచ్చరించారు.ఢిల్లీ లో చేపట్టిన నిరసన్ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తో పాటు జిల్లా ప్రతినిధి బృందం కూడా పాల్గొన్నారు

# అంగన్ వాడీ టీచర్లు బాధ్యతతో పనిచేయాలి

**-అంగన్‌వాడీ కేంద్రాల పనితీరుపై సమీక్ష సమావేశం**

**-అంగన్ వాడీ టీచర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా, -ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**



**మణుగూరు ఆర్ సి, సూర్య(మేజర్ న్యూస్)-**

మండలంలోని మూడు సెక్టార్ల పరిధిలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ, సేవల నాణ్యత, మౌలిక వసతుల స్థితిగతులపై గురువారం ప్రజా భవన్ లో అంగన్ వాడీ టీచర్లతో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బంది, ఐసీడీఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు ప్రభుత్వం అందిస్తున్న పోషకాహార మెనూ సక్రమంగా అందుతోందా లేదా అన్న అంశంపై చర్చించారు. పక్కా భవనాలు, ప్రహరీ గోడలు, మరుగుదొడ్లు, తాగునీరు, విద్యుత్ వంటి మౌలిక వసతులపై సమీక్షించారు. కొన్ని కేంద్రాలలో తాగునీరు, మరుగుదొడ్లు లేని విషయం వెలువడగా, మరికొన్ని కేంద్రాలలో అన్ని సదుపాయాలు ఉన్నాయని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉన్న మౌలిక వసతుల లోపాలను ప్రభుత్వం మరియు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, అవసరమైన నిధులు మంజూరు చేయించి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.అలాగే అంగన్‌వాడీ టీచర్ల



సమస్యలను అడిగి తెలుసుకుని, లిఖితపూర్వకంగా దరఖాస్తులు అందజేస్తే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వ పథకాలకు అర్హులైన టీచర్లకు ఇందిరమ్మ ఇళ్లు వంటి సంక్షేమ పథకాలను అందించే దిశగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.అంగన్‌వాడీ సిబ్బంది మరింత బాధ్యతతో పని చేయాలని సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించకూడదని స్పష్టం చేశారు.రోజువారీ నిర్వహణ సక్రమంగా ఉండాలని ఆదేశించారు. నిధులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.పిల్లలకు మెరుగైన సేవలు అందించేందుకు అందరూ సమన్వయంతో పని చేయాలని కోరారు.

# సేవాలాల్ ఆశయాలకు అనుగుణంగా యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి..

**- ఎమ్మెల్యే జారే ఆదినారాయణ..**

**-ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి....**



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్).**

యువత సేవాలాల్ ఆశయాలకు అనుగుణంగా ఉంటూ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. మండల కేంద్రంలోని శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో బంజారా ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. శివాలయ ప్రాంగణం నుండి శ్రీశ్రీ పెద్దమ్మతల్లి ఆలయం వరకు యువత మహిళలతో కలిసి బంజారా సాంప్రదాయ నృత్యంతో సందడి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే విచ్చేసి సంత్ సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన బోగ్ బండోరా



కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని మతాలు కులాలను సమానంగా గౌరవిస్తూ సాంప్రదాయలను కాపాడుతున్నారని, గిరిజన అభివృద్ధికి సాంస్కృతి సాంప్రదాయాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్దపీట వేస్తున్నారు. సేవాలాల్ బంజారా జాతి అవున్నత్యాన్ని ప్రపంచానికి చాటేలా, అహింస సిద్ధాంతానికి పునాదులు వేశారని, దీనితో సేవాలాల్ అన్ని కులాల వారికి ఆదర్శమూర్తిగా నిలిచారని, హైందవ ధర్మ గొప్పతనం గురించి ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి అన్నారు. ఆయన అందరికి ఆదర్శప్రాయుడని ఆయన చూపిన మార్గంలోనే అందరం ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే సర్పంచ్ లాకావత్ లక్ష్మి తో కలిసి రైతు వేదికలో లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలు మండలాల తహశీల్దార్లు, ఎంపీడీవోలు, సర్పంచులు, ఉప సర్పంచులు, బంజారా కుల పెద్దలు, బంజారా ఉద్యోగులు, మహిళలు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి నిర్మూలన సామాజిక బాధ్యత

**- ఖమ్మంపాడు సర్పంచ్ బట్ట అంజన్ బాబు**

**మధిర, సూర్య మేజర్ న్యూస్ :**

వైద్య, ఆరోగ్య శాఖ,జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ వి సుబ్బారావు ఆదేశాల మేరకు మధిర మండలం, ఖమ్మంపాడు గ్రామపంచాయతీ సర్పంచ్ బట్ట అంజన్ బాబు ఆధ్వర్యంలో గురువారం క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు మరియు డిజిటల్ ఎక్స్రే ద్వారా నిర్ధార్ణ చేశారు.ఈ సందర్భంగా క్షయ వ్యాధి లక్షణాలు అయినా వారానికి మించిన దగ్గు , ఆకలి మందగించడం బరువు తగ్గడం సాయంత్రం జ్వరం రావడం చెమటలు పట్టడం వంటి లక్షణాలు ఉన్న వారు దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు తెమడ పరీక్ష , లేదా ఎక్స్రే పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. క్షయ అనేది అంటువ్యాధి కనుక ఇతరులకు వ్యాప్తి



చెందకుండా తగు జాగ్రత్తలు తీసుకొని మందులు క్రమం తప్పకుండా వాడినట్లయితే క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలించవచ్చని క్షయ వ్యాధిపై అవగాహన కలిగి ఉండి క్షయ వ్యాధి రహిత గ్రామంగా ఖమ్మంపాడుగా తీర్చిదిడాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ పృధ్వి రాజ్ నాయక్, సీనియర్ చికిత్స పర్యవేక్షకులు సందీప్, శివ, ఉపేందర్, ఉప సర్పంచ్ ఉషారాణి గ్రామ కార్యదర్శి అర్చన, టీబి నోడల్ పర్సన్ కొండయ్య,హెచ్.వి సుబ్బలక్ష్మి, సిహెచ్ఓ వడ్లమూడి వెంకటేశ్వరరావు, గ్రామ పెద్దలు మువ్వ వెంకయ్య బాబు, ఆశా కార్యకర్తలు నాగూర్ బి, విజయ, గ్రామపంచాయతీ సిబ్బంది మరియు ఐకెపి అంగన్వాడి తదితర సిబ్బంది పాల్గొన్నారు..

# ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే పాయం



**మణుగూరు రూరల్,సూర్య(మేజర్ న్యూస్)**

కూనవరం పంచాయతీలో మజీద్-ఎ-బిలాల్ కమిటీ ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా నిర్వహించిన ఇఫ్తార్ విందులో పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముస్లిం సోదరులతో కలిసి ఉపవాస విరమణ చేసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.రశీజాన్ మాసం సహనం, సేవా భావం, దయ, సౌభ్రాతృత్వానికి ప్రతీక అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అన్ని మతాల ప్రజలు ఐక్యంగా జీవించడం సమాజ అభివృద్ధికి అవసరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో మజీద్-ఎ-బిలాల్ కమిటీ సభ్యులు, స్థానిక ముస్లిం పెద్దలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి దేవాలయం ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న

**-మున్సిపల్ చైర్మన్ దంపతులు**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



పట్టణ శివారు జేవిఆర్ పార్కు ఎదురుగా ఉన్న శ్రీ హరిహరాత్మజ అయ్యప్ప స్వామి దేవాలయంలో గురువారం నాడు అయ్యప్ప స్వామివారికి పంచామృత అభిషేక పూజా కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ రెహనా బేగం, కమల్ పాషా దంపతులు, కౌన్సిలర్స్ దూదిపాల రాంబాబు హకీంపాషు, విరివాడ నాగభూషణం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ దోసపాటి అమరలింగేశ్వర రావు మాట్లాడుతూ భగవంతుని ఆశీస్సులతో సత్తుపల్లి పట్టణాన్ని అత్యంత సుందరంగా, అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు. ఆలయ కమిటీ తరఫున చైర్మన్ దంపతులను , కౌన్సిలర్స్ ని స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించడమైనది . ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ గౌరవాధ్యక్షులు ద్రోణంరాజు మల్లికార్జున శర్మ, కోశాధికారి గుండు ఉ ఉపాధ్యక్షులు దురిసేటి శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి పోలిశెట్టి శ్రీ శివకుమార్ నడిపల్లి రామారావు తదితరులు పాల్గొన్నారు.

# రామాలయం ప్రతిష్ట, ధ్వజస్తం ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట..



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

మండల పరిధిలో తాళ్ళమడ గ్రామంలో గురువారం నాడు రామాలయం ప్రతిష్ట , ధ్వజస్తం ప్రతిష్ట కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమం సత్తుపల్లి మండలం కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలు, తదితరులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# భౌతిక శాస్త్రంలో సృజనాత్మక భోధన..

**-పరిశోధనలో అవార్డులు పొందిన హనుమ**

**- కొణిజర్ల పాఠశాలకు పలు రాష్ట్రలలో గుర్తింపు..**



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**

మండల కేంద్రములోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న బి హనుమ తన సృజనాత్మక బోధనా పద్ధతులు ద్వార విద్యార్థులకు బోధిస్తూ హౌరా అనిపించుకుంటున్నారు. విద్యార్థుల్లో శాస్త్రీయ ఆసక్తిని పెంపొందిస్తు విద్యార్థుల చేత పలు ప్రయోగాలు చెపిస్తున్న ఆ ఉపాధ్యాయులు హనుమ సైన్స్ పట్ల చేస్తున్న కృషిని గుర్తించి రాష్ట్రస్థాయిలో గాంధీ సరస్వతి సమాన్ సంస్థ వారు హనుమ కు ఆత్మీయ సత్కార్ 2020 లో సత్కరించారు.అంతే కాకుండా హర్యానా,కలకత్త లో జరిగిన వివిధ ఇండియన్ ఇంటర్నేషనల్ సైన్స్ టీచర్ వర్క్ షాప్ లో పాల్గొని ఉపాధ్యాయ బోధన మెళుకువలు అనే అంశంపై పేపర్ ప్రజెంట్ స్టేషన్ చేసిన దానిపై పలువురు అభినందించారు.హనుమ చేసిన మార్గదర్శకంలో ఇన్స్పైర్లో ఒక ప్రాజెక్టు వర్క్ జాతీయ స్థాయికి ఎంపిక కావడం అందరిని ఆశ్చర్యానికి గురిచేసింది.గత రెండు సంవత్సరాల నుండి పాఠశాల లో చేస్తున్న ఇన్స్పైర్లో రాష్ట్రస్థాయికి 2 ప్రాజెక్టులు ఎంపిక,సైన్స్ ఫెయిర్ లో రాష్ట్ర స్థాయికి ఒక ప్రాజెక్టు ఎంపిక కావడంతో పాఠశాల గుర్తింపు మన రాష్ట్రంలోనే కాక ఇతర రాష్ట్రాలలో పేరు రావడంతో తోటి ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులలో ఆనందానికి అవధులు లేవు.ఆంధ్ర తెలంగాణ జోన్ స్థాయిలో ఏర్పాటు



చేసిన జిజ్ఞాస సైన్స్ ఎగ్జిబిట్ లో రెండు ప్రాజెక్టులకు ఎంపికైన విద్యార్థులు తమ ఉత్తమ ప్రతిభ కనబరిచి పలువురు చేత అభినందనలు పొందారు.విద్యార్థులకే కాకుండా సమాజానికి, రైతులకి,శ్రామికులకి ఉపయోగపడే వినూత్న పరికరాలైన,లేబర్ స్టాండ్, ఆటోమేటిక్ పుసింగ్ టాయిలెట్,మల్టీపర్పస్ స్ప్రేడర్,తెలంగాణ ఇనోవేషన్స్ వారు నిర్వహించే ఇంటింటా ఇన్నోవేషన్ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయికి ఎంపికై మూడు అవార్డులు అందుకున్న హనుమకు అభినందనలు వెల్లువ.అంతే కాకుండా ఇంకా ఆయన ప్రయత్నం కొన సాగుతూ ఒక పరికరం పేటెంట్ టైప్ కొరకు ప్రయత్నంలో వుండాగా,మూడుసార్లు గ్రామీణ ఇన్నోవేషన్అవార్డు స్వీకరించడం ఎంతో గర్వకారణం.సైన్సు పట్ల ఉపాధ్యాయులు హనుమ చేస్తున్న కృషిని గుర్తించి హైదరాబాదులోని గాంధీ సరస్వతి సల్మాన్ సంస్థ వారు వీరిని ఆత్మీయ పురస్కా 2020 తో వీరిని సత్కరించారు. పాఠ్యాంశాలకు సంబంధించిన అంశాలే కాకుండా సమాజంలో ఉన్న మూఢనమ్మకాలను పారదోలడానికి మిరాకిల్ ఎక్స్పో కార్యక్రమాన్ని జిల్లా స్థాయిలో నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కలిగిస్తు చైతన్యం చేయడం ఆయన నైజాం.

# ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌కు ఘన సన్మానం

**-కాటేపల్లి కిరణ్ కుమార్ నివాసంలో ఆత్మీయ భేటీ**



**కల్లూరు, ఫిబ్రవరి 26 (సూర్య న్యూస్) :**

కాంగ్రెస్ నాయకులు ఆర్యవైశ్య సంఘ ప్రతినిధి కాటేపల్లి కిరణ్ కుమార్ నివాస గృహంలో వైరా శాసనసభ్యులు రామదాసు నాయక్ ఆత్మీయ భేటీ గురువారం జరిగింది. వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్ కల్లూరులో జరిగిన ఒక వివాహ కార్యక్రమానికి హాజరైన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకుడు, ఆర్యవైశ్య సంఘ ప్రతినిధి కాటేపల్లి కిరణ్ కుమార్ నివాసానికి వెళ్ళి ఆత్మీయంగా కలుసుకున్నారు. గత లోక్‌సభ ఎన్నికల సమయంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అభిమాన శిష్యుడిగా, ఏన్కూరు మండల ఇన్‌చార్జిగా పనిచేసిన కాటేపల్లి కిరణ్ కుమార్ సేవలను ఎమ్మెల్యే గుర్తుచేసుకున్నారు.గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కలిసి చేసిన కృషిని స్మరించుకుంటూ కల్లూరుకు వచ్చిన సందర్భంగా ప్రత్యేకంగా ఇంటికి వెళ్ళి కలుసుకోవడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా కాటేపల్లి కిరణ్ కుమార్ మరియు ఆయన అనుచరులు ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌ను పట్టు శాలువాలతో ఘనంగా సన్మానించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఏ సందర్భంలోనైనా తప్పకుండా కిరణ్ కు అందుబాటులో ఉంటానని అన్నారు. ఇ భేటీ కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగి నాయకులు ఐక్యత ప్రతిబింబించింది. ఈ కార్యక్రమంలో ఏన్కూరు ఏఎంసీ చైర్మన్ గుగులోతు లచ్చిరాం, మండల అధ్యక్షులు స్వర్ణ నరేంద్ర, ప్రముఖ కాంట్రాక్టర్ తల్లపురెడ్డి హనిమిరెడ్డి, గుగులోత్ ప్రసాద్, మాజీ వార్డు సభ్యులు అఫ్రోజ్, చందు నాయక్, మోటమర్రి ప్రభాకర్, లక్ష్మారెడ్డి, నాగిరెడ్డి, కాటేపల్లి రజనీకాంత్, రాచమల్ల నాగేశ్వరావు టెక్నో నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# క్షేమంగా ఇంటికి చేరండి... మీకోసం కుటుంబం ఎదురుచూస్తుంది

**- ఏసిపి వసుంధర యాదవ్...**

**- రోడ్డు ప్రమాదాలపై అర్రివ్ అలైవ్ కార్యక్రమం**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

రోడ్డుపై ప్రయాణాలు చేసేటప్పుడు క్షేమంగా ఇంటికి చేరండి మీకోసం మీ కుటుంబం ఎదురుచూస్తూ ఉంటుందని మీ జీవితం చాలా విలువై ఒదని కల్లూరు ఏసిపి వసుంధర యాదవ్ అన్నారు. రోడ్డు ప్రమాదాల్లో 99 శాతం మరణించేవాడు కుటుంబ బాధ్యతతో కుటుంబానికి అన్నం పెట్టే వాడు అయ్యుంటాడని సత్తుపల్లి రూరల్ సీఐ ముత్తి లింగయ్య అన్నారు. పెనుబల్లి మండలం వియ్యం బంజర్లోని ఆర్కే ఫంక్షన్ హాల్లో ముఖ్యమంత్రి డిజిపి ఆదేశాలతో అన్ని రకాల వాహనాల డ్రైవర్లు, యువత, స్థానిక ప్రజలు తో కలిసి గురువారం అరేవ్ అలైవ్ కార్యక్ర ˇమాన్ని పోలీసు అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅ తిథిగా కల్లూరు ఏసిపి వసుంధర యాదవ్ ఐపిఎస్ హాజరయ్యారు. అన్ని విభాగాల వాహనాల డ్రైవర్లు, యువకులు, స్థానిక ప్రజలను సమావేశపరిచి ప్రమాదాల నివారణ పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏసిపి వసుంధర మాట్లాడుతూ. డ్రైవర్లకు ప్రమాదాల నివారణ మార్గాలను సూచించారు. పెనుబల్లి ఆర్యవైశ్య కళ్యాణమండపం యూటర్న్, వియం బంజర్ రింగ్స్ సెంటర్, లంక సాగర్ క్రాస్ రోడ్డు ప్రదేశాలను ప్రమాదాలు జరుగు స్థలముగా గుర్తించామని అన్నారు. అతివేగం, డ్రింక్ అండ్ డ్రైవ్, నిర్లక్ష్యం, సెల్ఫోన్ వాడకం వంటి కారణాలతో అధికంగా




ప్రమాదాలు సంభవిస్తున్నాయని తెలిపారు. వియ్యం బంజర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సంవత్సరకాలంలో 21 మంది ప్రాణాలు కోల్పోయారని, కల్లూరు డివిజన్ పరిధిలో 70 మంది రోడ్డు ప్రమాదాలలో మరణించారని తెలిపారు. డ్రైవింగ్ చేసేటప్పుడు కచ్చితంగా హెల్మెట్, సీట్ బెల్టులు ధరించాలని వాటి ద్వారా ప్రమాద సమయంలో ప్రాణాలు కాపాడుకు ంటారని తెలియజేశారు. బ్యాంకుల లో ప్రమాద బీమా పాలసీలో చేరి అనుకోని ఘటనలతో మొత్తం మీ కుటుంబాలకు ఆసరాగా ఉంటుందని సిఐ ముత్తిలింగయ్య సూచించారు. మలుపులు వద్ద ప్రమా దకరమైన ఓవర్టేక్లను తీసుకోవద్దని సూచించారు. వివం బంజర ఎస్సై కే వెంకటేష్, వేంసూరు ఎస్సై కవిత, కల్లూరు ఎస్సై లు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదాలు తీరు కారణాలను వివరించారు. వాహనాలపై రోడ్డుపై ప్రయాణం చేసేటప్పుడు తీసుకునే జాగ్రత్తలతో డ్రైవర్ల కుటుంబాలు, ఎదుటివారి కుటుంబాల భవిష్యత్తు ఆధారపడి ఉంటాయని ఈ సందర్భంగా తెలియజేశారు. రోడ్డు నిబంధనలను కచ్చితంగా పాటించి ప్రమాదాలు నివారించాలని డ్రైవర్లకు ప్రమాదాలపై అవగాహన కల్పించారు.

# ఇంటర్ రెండవ సంవత్సరం మొదటి పరీక్ష ప్రశాంతం....

**-ఇంటర్మీడియట్ జిల్లా అధికారి రవిబాబు**

**-ఇంటర్ రెండవ సంవత్సరం ద్వితీయ భాష పేపర్-1 పరీక్షకు 16 వేల 525 మంది విద్యార్థులు హాజరు**






**ఖమ్మం (సూర్య బ్యూరో):**

జిల్లాలో ఇంటర్ రెండవ సంవత్సరం మొదటి పరీక్ష ద్వితీయ భాష పేపర్ -1 గురువారం ప్రశాంతంగా జరిగిందని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి రవిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షకు జనరల్, ఒకేషనల్ కలిపి 16 వేల 829 మంది హాజరు కావాల్సి ఉండగా, 16 వేల 525 మంది హాజరు అయ్యారని, 304 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని, ఎక్కడా మాల్ ప్రాక్టీస్ నమోదు కాలేదని, పరీక్ష ప్రశాంతంగా జరిగిందని ఇంటర్మీడియేట్ జిల్లా అధికారి రవిబాబు ఆ ప్రకటనలో తెలిపారు.

# గుప్త నిధుల తవ్వకాల కలకలం

**- దేహ శుద్ధి చేసిన గ్రామస్తులు పోలీసులకు అప్పగింత.**

**- విచారణ చేపట్టిన వియ్యం మందిరం ఎస్సై కే వెంకటేష్**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

పెనుబల్లి మండలంలో గుప్త నిధుల తవ్వకాల కలకలం రేగింది. పెనుబల్లి మండలం ఎరుగట్ల గ్రామంలో గుప్తా న్యాధులు తవ్వకాలు జరుపుతున్నారని గుప్పుమనడంతో ఏరుగట్ల గ్రామ ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. ఏరుగట్ల గ్రామంలో గత బుధవారం రాత్రి గ్రామానికి కొంత దూరంగా ఉన్న ముత్యాలమ్మ ఆలయం దగ్గరలో ఎరుగట్ల గ్రామానికి చెందిన 4 గురు వ్యక్తులు



కలసి నలుగురు క్షుద్ర పూజలు నిర్వహి ంచే వీరిని పిలిపించి, జెసిబి సహాయం తో చిలుకూరి వెంకట రమేష్ అనే రైతు పొలంలో వేప చెట్టు కింద గుప్తనిధుల కోసం తవ్వకాలు ప్రారంభించారు. అది తెలిసిన గ్రామ ప్రజలు వారికి దేహశుద్ధి చేసి పోలీసులకు పోలీసులకి అప్పగించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు వెంకటేష్ విచారణ చేపట్టారు.

# ఖమ్మంలో దాతల భూములపై డేగకన్ను

- బడా బాబుల విలాసాల కోసమే పేదల ఇళ్ల కూల్చివేతలు!
- రాష్ట్ర ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన బీజేపీ రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు, జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
రాష్ట్ర ప్రభుత్వం ఖమ్మం జిల్లాలో పేదల పట్ల అత్యంత అమానుషంగా వ్యవహరిస్తోందని, బడా బాబులు, రియల్ ఎస్టేట్ వ్యాపారుల ప్రయోజనాల కోసమే దశాబ్దాలుగా నివాసం ఉంటున్న పేదల ఇళ్లను కనికరం లేకుండా నేలమట్టం చేస్తోందని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తింది. గురువారం ఖమ్మం జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక మీడియా సమావేశంలో బీజేపీ రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు, జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక మంత్రులు, రెవెన్యూ అధికారుల తీరుపై నిప్పులు చెరిగారు. దాతలు పేదల కోసం ఇచ్చిన భూములను కాజేయాలని చూస్తున్న అధికార పక్ష నేతల కుట్రలను వారు తీవ్రంగా ఎండగట్టారు.దశాబ్దాల క్రితం దాతలు పేదల నివాసాల కోసం దానంగా ఇచ్చిన భూముల్లో చిన్నపాటి గుడిసెలు వేసుకుని జీవిస్తున్న అమాయక ప్రజలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోందని బీజేపీ నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇళ్లకు వెళ్లి పంచనామాలు చేసి, వారి నుంచి ఆధార్ కార్డులు లాక్కొని, కనీసం 24 గంటల సమయం కూడా ఇవ్వకుండానే రాత్రికి రాత్రే బుల్డోజర్లతో ఇళ్లను కూల్చివేయడం ప్రభుత్వ రాక్షసత్వానికి నిదర్శనమని మండిపడ్డారు. పసిపిల్లలు, వృద్ధులు, గర్భిణులు, మహిళలు అనక రోడ్డున పడి కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నా అధికారుల్లో కనీస మానవత్వం లోపించిందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం తమ కమీషన్ల, రియల్ ఎస్టేట్ వ్యాపారుల ప్రయోజ జనాల కోసమే ఈ దారుణాలకు ఒడిగడుతున్నారని ఆరోపించారు.ఈ భూముల వెనుక ఉన్న చరిత్రను బీజేపీ నాయకులు మీడియాకు పూసగుచ్చినట్లు వివరించారు. 1954వ సంవత్సరంలో భూదాన ఉద్యమ స్ఫూర్తితో కల్వల రాజేశ్వరరావు అనే దాత పేదల నివాసాల కోసం సుమారు 62 ఎకరాల భూమిని దానంగా ఇచ్చారని గుర్తుచేశారు. సర్వే నెంబర్లు 147, 148, 149 తదితర నెంబర్లలో ఉన్న ఈ భూములను అప్పటి ఇందిరా గాంధీ ప్రభుత్వం నుంచి మొదలుకొని, రాజీవ్ గాంధీ, మన్మోహన్ సింగ్ ప్రభుత్వాల వరకు ఏ ఒక్కరూ పేదలకు పంచాలనే కనీస ఆలోచన చేయలేదని విమర్శించారు. దాతల ఆశయాలకు గండికొడుతూ, ఇప్పుడు ఆ భూములను ఆక్రమించి, పేదలను గెంటివేసి, బడా బాబుల విలాసాల కోసం ఖమ్మంలో 'జూబ్లీహిల్స్' తరహా కాలనీలను నిర్మించాలని మంత్రులు కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి వంటి మంత్రులు మూడు ప్రభుత్వాలు మారినా పదవుల్లో ఉంటూ పేదలకు చేసిందేమీ లేదని విమర్శించారు.రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిందని, ఆ లోటును పూడ్చుకునేందుకే ఇలాంటి భూముల అమ్మకాలకు తెరలేపిందని బీజేపీ నేతలు ఆరోపించారు. బడ్జెట్ అంచనాల ప్రకారం ఈ పన్నెండు నెలల కాలానికి సుమారు రూ. 2,30,000 కోట్ల ఆదాయం రావాల్సి ఉండగా, కేవలం రూ. 1,40,000 కోట్లు మాత్రమే ఖజానాకు చేరిందని లెక్కలతో సహా వివరించారు. సుమారు 90 వేల కోట్ల రూపాయల రెవెన్యూ లోటులో ఉన్న ప్రభుత్వం, ఆ ఖాళీని భర్తీ చేసుకునేందుకు దాతలు పేదల కోసం ఇచ్చిన భూములను సైతం అమ్ముకునే నీచమైన స్థాయికి దిగజారిందని మండిపడ్డారు. పక్కా ఇళ్లు కట్టుకుని కోట్లు గడిస్తున్న కబ్జాదారులను వదిలేసి, పేదవాడి పూరిగుడిసెపై ప్రతాపం చూపించడం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమన్నారు.కాంగ్రెస్, ఇతర పార్టీలు మైనారిటీలను, పేదలను కేవలం ఓటు బ్యాంకుగానే వాడుకుంటున్నాయని వారు విమర్శించారు. ఎన్నికల సమయంలో ముస్లింలు, పేదల ఇళ్ల చుట్టూ ప్రదక్షిణలు చేసే నాయకులు, నేడు అదే ముస్లిం, మైనార్టీ పేదలకు చెందిన ఇళ్లను కనికరం లేకుండా కూల్చివేస్తున్నారని దుయ్యబట్టారు. ఓట్లు వేయించుకుని గద్దెనెక్కిన తర్వాత వారిని వీధిన పడేయడం దారుణమన్నారు. పేదల పక్షాన పోరాడే ఏకైక పార్టీ బీజేపీ మాత్రమేనని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు.చివరగా, ప్రభుత్వానికి, రెవెన్యూ అధికారులకు బీజేపీ నేతలు సవాల్ విసిరారు. దమ్ముంటే, ఏ పాపం ఎరుగని పేదల ఇళ్లు కూల్చడం ఆపి, 1954 నాటి 'పహాణీ' (భూ రికార్డులు) ని ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు. ఆ 62 ఎకరాల భూములు ఎవరివి? ఎవరి కోసం ఇచ్చారో రికార్డులు బయటపెడితే నిజాలు వెలుగులోకి వస్తాయన్నారు. తక్షణమే ఈ కూల్చివేతలు ఆపి, నిరాశ్రయులైన పేదలకు అదే స్థలంలో ఇళ్లు నిర్మించి ఇవ్వాలని, లేనిపక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా వ్యాప్తంగా తీవ్ర స్థాయిలో ప్రజా ఉద్యమం చేపడతామని, ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.మీడియా సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తా వెంకటేశ్వర్లు, మందడప సుబ్బారావు, నకిరికంటి వీరభద్రం, వీరవెల్లి రాజేష్,రవి రాథోడ్, రవి గౌడ్, శాసనాల సాయిరాం, మందా సరస్వతి, రుద్రగని మాధవ్, పిల్లల మరి వెంకట్, పాలెపు రాము, నలమాస్ శ్రీనివాస్, వల్లాల రమేష్ పాల్గొన్నారు.

## పి.సి.సి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ దృష్టికి

# భూదాన్ భూముల ఆక్రమణ సమస్య

### -అర్హులైన పేదలకు న్యాయం,-భూకబ్జా దారులపై చట్ట పరమైన చర్యలు

### -డి.సి.సి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**
ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్ల లో ఆక్రమణ కు గురైన గుడిసెలు కూల్చి వేత సమస్యను పి.సి.సి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ దృష్టి కి తీసుకెళ్లినట్లు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెలుగుమట్ల ఖమ్మం అర్బన్ మండలంలోని సర్వే నంబర్లు 147,148,149 లలో మొత్తం విస్తీర్ణం ఎకరాలు 62.07 గుంటలు .అందులో ఎకరాలు 31.07 గుంటలు భూదాన్ భూమిగా నమోదు చేయబడ్డా యనీ,ఈ భూమిని కల్వల రాజా రామారావు భూదాన్ ఉద్యమం క్రింద దానం చేయడం జరిగిందనీ,అప్పటి నుండి ఈ భూమి భూదాన్ యజ్ఞ బోర్డు ఆధీనంలో ఉన్నదనీ,కాలక్రమేణ భూమిపై ఆక్రమణలు జరిగి దాదాపు పది సంవత్సరాలక్రితం 450 మంది భూమిని ఆక్రమించారన్నారు. ఈ ఆక్రమణదారులు తమకు భూదాన్ బోర్డు ద్వారా కేటాయింపులు జరిగాయని తప్పుడు ధ్రువపత్రాలు సృష్టించగా,పోలీస్ వారి విచారణ ప్రకారం ఓ పి డి ఆర్ అనే సంస్థ ప్రజల నుంచి డబ్బులు వసూలు చేసి, వారిని ఉసిగొలిపి ఖరీదైన భూమిని ఆక్రమణ చేయించారని ఈ నేపధ్యంలో 2019 లో తహసీల్దారు విచారణ జరిపి భూదాన్ బోర్డు జారీచేసిన ఉత్తర్వులు అన్ని నకిలీవని సంబంధిత గిర్దావర్ గారిని భూమిని స్వాధీన పరుచు కోవలసినదిగా ఉత్తర్వులు జారీ చేశారన్నారు.ఇదిలా ఉండగా పరమేశ్వరి దాఖలు చేయగా కోర్ట్ 10 మందికి స్టే ఇవ్వడం జరిగిందని,అట్టి ఉత్తర్వులపై కొందరు హైకోర్టులో దాఖలు చేయగా , హైకోర్టు తాత్కాలిక సస్పెన్షన్ ఇచ్చి ఈ భూమి వివాదం సి సి ఎల్ ఏ తేల్చాలని ఆదేశించింది కాగా హైకోర్టు ఆదేశానుసారం భూదాన్ యజ్ఞ బోర్డు ప్రభుత్వ రెవెన్యూ కార్యదర్శి సమగ్ర విచారణ జరిపి 810 మందికి కేటాయింపులు



రికార్డులలో లేవనితేల్చి ఖాళీ చేయాలని ఆనాడే నోటీసులు జారీ చేశారని అన్నారు .2019 లో గత ప్రభుత్వ హయాంలో భూదాన్ భూమి ఆక్రమణదారులను ఖాళీ చేయించడానికి ప్రయత్నం జరిగినదని ఏది ఏమైనప్పటికీ ప్రభుత్వ అధికారులు కోర్ట్ ఉత్తర్వుల మేరకు ఇప్పుడు ఖాళీ చేయించారని అన్నారు.ఇట్టి విషయాన్ని శిక్షణా తరగతులలో ఉన్న జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్,టి పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ దృష్టికి తీసుకు రాగా వారు వెంటనే స్పందించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విషయం తెలపగా వారు కూడా వెనువెంటనే స్పందించి అక్కడ అర్హులైన పేదలకు ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకుంటుందని హామీ ఇచ్చారని అన్నారు.ఇకపోతే ఈ భూదాన్ భూముల వ్యవహారంపై ప్రతిపక్షాలు ఇదొక సాకుగా తీసుకొని ప్రభుత్వంపై బురద జల్లే కార్యక్రమం చేస్తున్నారని అదే విధంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా మంత్రి భట్టి విక్రమార్క మల్లు పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి గానీ ఎటువంటి ప్రమేయం లేదని ప్రతిపక్షాలు విమర్శలు మానాలనిహితవు పలికారు. కొన్ని సంవత్సరాల తరబడి పేదల ముసుగులో కొందరు దళారీలు వ్యవస్థగా ఏర్పడి అక్కడ పెద్ద మాఫియా ముఠాగా ఏర్పడి అనేక మంది పేదల దగ్గర డబ్బులు వసూలు చేశారని కేసులు పెట్టగా పోలీస్ వారు అట్టి కేసుకు సంబంధించి ఇప్పటికే కొంత మందిని అరెస్ట్ చేశారని,ఖమ్మంలో ప్రభుత్వ భూములు కబ్జాకు గురి కాకుండా ప్రభుత్వం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాటుపడుతున్నారని అన్నారు అదే విధంగా సమగ్రవిచారణ జరిపించి అర్హులైన పేదలకు న్యాయం చేకూరుస్తామని అన్నారు.

## వెలుగుమట్ల నిర్వాసితులకు అండగా నిలిచిన బీజేపీ

-అంబేద్కర్ భవన్‌లో బాధితులకు అన్నదానం
-మీకు న్యాయం జరిగే వరకూ బిజెపి అండగా ఉంటుంది
- భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు, జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు భరోసా





**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
ఖమ్మం నగర శివారులోని వెలుగుమట్ల వద్ద ఉన్న భూదాన్ బోర్డు స్థలంలో నివాసం ఉంటున్న నిరుపేదల గుడిసెలను ప్రభుత్వం తొలగించడంతో వందలాది కుటుంబాలు రోడ్డున పడ్డాయి. సర్వం కోల్పోయి, కళ్లెదుటే తమ గూడు చెదిరిపోవడంతో నిరాశ్రయులైన ఆ అభాగ్యులకు ప్రస్తుతం నగరంలోని టీటీడీసీ అంబేద్కర్ భవన్ ఆశ్రయం కల్పించింది. కట్టుబట్టలతో మిగిలి పసిపిల్లలు, వృద్ధులతో సహా ఆకలిదప్పులతో అలమటిస్తున్న ఆ బాధితుల కన్నీళ్లు తుడిచేందుకు భారతీయ జనతా పార్టీ నాయకులు మానవతా దృక్పథంతో ముందుకొచ్చారు.కడుపు నిండా భోజనం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న బాధితుల ఆకలి తీర్చేందుకు బీజేపీ రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు, ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావులు తక్షణమే స్పందించారు. గురువారం సాయంత్రం నేరుగా అంబేద్కర్ భవన్‌కు చేరుకున్న బీజేపీ ముఖ్య నాయకులు, నిరుపేదల కోసం ప్రత్యేకంగా భోజన ఏర్పాట్లు చేశారు. బాధితులకు స్వయంగా తమ చేతుల మీదుగా అన్నదానం చేసి పెద్దదిక్కుగా నిలిచారు. భోజనంతో పాటు వారికి అవసరమైన స్వచ్ఛమైన తాగునీటి సదుపాయాన్ని కూడా కల్పించారు.ఆశ్రయం కోల్పోయి గుండెకోతతో ఉన్న తమను ఆదుకునే వారు లేరా అని ఎదురుచూస్తున్న తరుణంలో.. కష్టకాలంలో తమ ఆకలి తీర్చి, ధైర్యం చెప్పిన నాయకులకు బాధితులు కన్నీటి పర్యంతమవుతూ కృతజ్ఞతలు తెలిపారు. ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడమే నిజమైన నాయకత్వం అని బీజేపీ నేతలు ఈ అన్నదాన కార్యక్రమం ద్వారా నిరూపించారు. ప్రభుత్వ చర్యల వల్ల నష్టపోయిన ఈ నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటామని, వారికి న్యాయం జరిగేలా చూస్తామని ఈ సందర్భంగా నాయకులు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరవల్లి రాజేష్ , కందుల శ్రీకృష్ణ , గడీల నరేష్ , రుద్ర ప్రదీప్, అనగాని రామారావు , శాసనాల సాయిరాం, పాలెపు రాము , గుత్తా వంశీ , రమేష్ , మంద సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసిన ప్రతి ఒక్కరూ సమాజానికి నిజమైన "రియల్ హీరోలు"

**-అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**

**-రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన అదనపు కలెక్టర్**






**ఖమ్మం (సూర్య బ్యూరో):** రక్తదానం చేసిన ప్రతి ఒక్కరూ సమాజానికి నిజమైన "రియల్ హీరోలు" అవుతారని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. స్థానిక టిఎన్జిఓ ఫంక్షన్ హాల్‌లో గురువారం అంతర్జాతీయ సంస్థ ఔవ ాశీజవ ˆశీబ ఖీశీబఅఱఎఱశీఅ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని, రక్తదాన శిబిరాన్ని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రజల ప్రాణాలను రక్షించే మహత్తర సేవలో భాగస్వాములు కావడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని తెలిపారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరూ సమాజానికి నిజమైన "రియల్ హీరోలు" అని కొనియాడారు.వేసవి కాలంలో సాధారణంగా రక్తదానం చేసే వారి సంఖ్య తగ్గుతుందని, అలాంటి సమయంలో కూడా సేవా సంస్థ ముందుకు వచ్చి శిబిరం నిర్వహించడం అభినందనీయం అన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని ఆకాంక్షించారు.దేశంలో జనాభా ఎక్కువగా ఉన్నప్పటికీ రక్తదానం



చేయడానికి ముందుకు వచ్చే వారు తక్కువ మంది మాత్రమేనని తెలిపారు. సంవత్సరానికి కనీసం ఒక్కసారైనా రక్తదానం చేయడం వల్ల గుండె సంబంధిత సమస్యలు తగ్గే అవకాశం ఉందని, ఆరోగ్య పరంగా కూడా రక్తదానం లాభదాయకమని వివరించారు. ఒక యూనిట్ రక్తాన్ని ప్లాస్మా, ప్లేట్లెట్స్, రక్తంగా విభజించి ముగ్గురు వ్యక్తుల ప్రాణాలను కాపాడే అవకాశం ఉందని తెలి పారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని పిలుపు నిచ్చారు.ఈ శిబిరంలో 200 మంది పాల్గొనగా 122 మంది రక్తదానం చేశారు. పెద్ద సంఖ్యలో స్వచ్ఛంద సేవకులు పాల్గొని మానవతా సేవకు తమ వంతు సహకారం అందించారు.ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చందు నాయక్, హెచ్ఓడి సందీప్, సంబంధిత అధికారులు, సేవా సంస్థ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# అన్నం సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనాథ శవానికి అంత్య క్రియలు



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):** ఖమ్మం జిల్లా కామేపల్లి పోలీస్ పరిధిలో ఇటీవల 22వ తేదీన రాత్రి మద్రిగూడెం గ్రామ పరిసర ప్రాంతాల్లో గుర్తు తెలియని సుమారు 45 సంవత్సరాల వయస్సు గల వ్యక్తిని గుర్తుతెలియని వాహన ప్రమాదంలో మృతిచెందగా ప్రజలు డయల్ 100 కాల్ చేయగా వెంటనే స్పందించిన కామేపల్లి పోలీసులు మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల మార్చురీకి తరలించి భద్ర పరిచారు.ఇప్పటివరకు మృతదేహం కొరకు ఎవరూ రానందున గుర్తుతెలియని అనాథ శవంగా భావించిన కామేపల్లి పోలీసులు మృతదేహానికి అంత్యక్రియలు నిమిత్తం ఖమ్మం నగరానికి చెందిన అన్నం ఫౌండేషన్ కి లిఖితపూర్వకంగా పత్రాన్ని అందజేసి ఇవ్వగా వెంటనే స్పందించిన అన్నం పౌండేషన్ మార్చురీ వద్దకు చేరుకొని పోలీసులు వైద్యశాల సిబ్బంది సమక్షంలో మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని తెల్ల వస్త్రంలో చుట్టి పూలు పూలదండలతో గౌరవించి మృతదేహాన్ని నగరంలోని బల్లేపల్లి వైకుంఠ దామానికి తరలించి అన్నం పౌండేషన్ ఆద్వర్యంలో దహన సంస్కారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అన్నం సేవా ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు తో పాటు వైద్యశాల సిబ్బంది కామేపల్లి హెడ్ కానిస్టేబుల్ ఐఓ జి హరి, స్టేషన్ రైటర్ ఉపేందర్, ఎం సి కానిస్టేబుల్ భరత్ తదితరులు పాల్గొన్నారు

# భూదాన్ నిర్వాసితులకు కమ్యూనిస్టుల భరోసా

**- బాధితులను పరామర్శించిన సిపిఐయం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్**

**-సిపిఐయం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వర్ రావు**

**-సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్**

**-సిపిఐ యం ఎల మాస్ లైన్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వర్లు బాధితులను ఆదుకోవాలని కలెక్టర్ కు వినతి**

**- ప్రత్యామ్నాయంగా డబుల్ బెడ్రూమ్, ఇందిరమ్మ ఇళ్ళు కేటాయించాలని డిమాండ్**









**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

ఖమ్మం జిల్లా వెలుగుమట్ల గ్రామ పరిధిలో గల భూదాన భూములలో ఇండ్లు లేని నిరుపేదలు సుమారు 1000 కుటుంబాలు గత కొన్ని సంవత్సరాలుగా ఇండ్లు కట్టుకుని నివసిస్తున్నట్టి ఇండ్లను రెండు రోజుల క్రితం రెవెన్యూ, మునిసిపల్ సిబ్బంది సంయుక్తంగా నివాసితులను ఖాళీ చేయించి, ఇండ్లను ధ్వంసం చేయడం జర్గింది. ప్రభుత్వం పోలీస్, సిఆర్‌పిఎఫ్ బలగాలను మోహరించి అక్కడ నివాసితులకు భయాభ్రాం తులకు గురిచేసి కూల్చివేతల దుశ్చర్యకు పాల్పడి బాధితులకు అంబేద్కర్ భవన్ కు తరలించడం జర్గింది. .ఖమ్మం జిల్లా వెలుగు మట్ల భూదాన భూముల్లో జర్గిన విషాదకర ఘటనను ఖండిస్తూ గురువారం రోజున జిల్లాకు చెందిన కమ్యునిస్టు పార్టీ నాయకులు స్థానిక అంబేద్కర్ భవన్ కు వెళ్ళి భూనిర్వాసిత బాధితులను పరామర్శించారు. సిపిఐ యం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు పోతినేని సుదర్శన్, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వర్ రావ్, సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సిపిఐ యం మాస్ లైన్ జిల్లా కార్యదర్శి గోకినేని వెంకటేశ్వర్లు, మధు బాధితులను పరామర్శించి అండగా వుంటామని తెలిపారు. సిపిఐయం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ వెలుగు మట్ల ఘటన చాలా అమానుషం అన్నారు. నిరుపేదల కు ఇండ్లు లేని వారికి వసతి కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే అని అట్టి భూములకు పట్టాలు వున్నాగానీ రెవెన్యూ రికార్డులలో నవమోదు లేదని, దౌర్జన్యంగా వందల మందిని ఇండ్లలో నుంచి ఖాళీ చేయించి ఇండ కూల్చివేత అమానుష చర్యగా పేర్కొన్నారు. వారికి తిరిగి ఇండ్లను నిర్మించి ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అని వారికి తిరిగి ఇందు ఇచ్చేవరకు అన్ని కమ్యునిస్టు పార్టీలు కలిసి పోరాడతామని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ కు వెళ్ళి కలెక్టర్ తో ఇండ్ల కూల్చివేత ఘటనపై సిపిఐయం పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వర్ రావ్ బాధితులను ఆయనకో వాలని వినతి పత్రానే అందించి, చర్చించటం జర్గింది. చర్చల్లో భూ నిర్వాసితులకు తిరిగి ఇండ్లను నిర్మించి ఇవ్వాలని, వారికి నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేసారు. అందుకు సానుకూలంగా స్పందిస్తూ కలెక్టర్ తగు న్యాయం చేస్తాముని హామి ఇవ్వడం జర్గింది. తదుపరి వెలుగు మట్ల సంఘటనా స్థలికి వెళ్ళి బాధితుల కూల్చిన ఇండ్లను నష్టాన్ని అంచనా వేయడం జర్గింది. ఈ సందర్భంగా బాధితులను పరామర్శిస్తూ సిపి ఐయం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వర్ రావ్ మాట్లాడుతూ అధికారుల దౌర్జన్యం నిరుపేదల మీద ఇందు లేని వారి పట్ట సరైనది కాదని ఇండ్లు లేని వారికి స్వంత ఇండ కలనేర్పే ప్రభుత్వం మాదే అంటూ కాంగ్రేస్ ప్రభుత్వం ఈ రకంగా పేదలపై దాడి హేయమైన చర్య అని ఖండించారు. ఇందు నష్టపోయిన బాధితుల పట్ల సిపిఐయం పార్టీ అండగా వుంటుందని భరోసా ఇచ్చారు. ప్రభుత్వ వెంటనే నష్టపోయిన బాధితులకు అక్కడే ఇండ్లను నిర్మించి ఇవ్వాలని లేని పక్షంలో డబుల్ బెడ్రూమ్, ఇందిరమ్మ ఇళ్ళ జాబితాలో వారికి ఇందు కేటాయిం చాలని అదే విధంగా ప్రతి ఇంటికి లక్ష రూపాయల చొప్పున నష్టపరిహారం తక్షణమే ప్రకటించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేసారు. ప్రభుత్వం ఈ విషయంలో భయ నిర్వాసితులకు పునర్ నివాసం కల్పించుటలో జాప్యం చేస్తే భవిష్యత్తులో సిపిఐయం జిల్లా పార్టీ ఇతర కమ్యూనిస్టు పార్టీలను కలుపుకొని పోరాటం ఉదృతం చేసి వారికి ఇండ్లను ఇచ్చేలా కార్యచర్య ప్రకటిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వామపక్ష నేతలు నున్నా నాగేశ్వరరావు, వై విక్రమ్, సింగు నరసింహారావు, మాచర్ల భారతి, పొన్నం వెంకటేశ్వరరావు, ఎర్రా శ్రీనువాసరావు, మెరుగు సత్యనారాయణ, దొంగల తిరుపతిరావు నందిపాటి మనోహర్, భూక్య శ్రీనివాసరావు, ఎస్. నవీన్ రెడ్డి, పిన్నింటి రమ్య, బోడపట్ల సుదర్శన్ నాగుల్ మీరా, బత్తిని ఉపేందర్,రామయ్య, సాంబశివ రెడ్డి, తదితర వామపక్ష నేతలు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలి

**-తహశీల్దార్.వి.వెంకటేశ్వర్లు**





**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని నేలకొండపల్లి తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు సూచించారు.మండలం లోని కట్టుకాచారం ప్రభుత్వ పాఠశాలకు వాటర్ కూలర్,గ్యాస్ స్టవ్ ను దాతలు అందించారు. ఈ మేరకు గురువారం వాటిని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రభుత్వ పాఠశాల బలోపేతం లో స్థానికులు భాగస్వామ్యం కావటం చాలా సంతోషంగా ఉందని అన్నారు.ప్రవేట్ కు దీటుగా ప్రభుత్వం పాఠశాలలో సౌకర్యాలు కల్పిస్తున్నారని అన్నారు. ప్రతీ ఒక్కరూ ప్రభుత్వ పాఠశాల బలోపేతం కోసం ముందుకు వచ్చిన దాతలు పంచాయతీ ఉప సర్పంచ్ నెల్లూరి మోహన్ రావు. ఏటుకూరి చిన్న పుల్లయ్య లను ప్రత్యేకంగా అభినంది ంచారు. అనంతరం.విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ.యం.యర్రయ్య, మండల విద్యాశాఖా ధికారి బి.చలపతిరావు,సర్పంచ్ సైదులు,ఉప సర్పంచ్ మోహన్ రావు,మాజీ సర్పంచ్ కోటి శ్రీనివాసరావు,పాఠశాల ప్రధానోపాధ్యా యుడు రామదాస్,ఇటుకల సురేష్ కుమార్,నారాయణ అంగన్వాడీ టీచర్స్ కుమారి,ఆయా భవాని, కార్యదర్శి కిషోర్,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారి హత్యకు నిరసనగా కొవ్వొత్తులతో ర్యాలీ



**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్ )**
రెడ్డి కులస్తుల ద్రుహం కారానికి బలైన చిన్నారి మృతికి నిరసనగా ఆళ్లపల్లి మండల కేంద్రంలో బస్టాండ్ సెంటర్ నుంచి భగత్ సింగ్ విగ్రహం వరకు రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో గ్రామంలోని అన్ని కులాల వారు సంపూర్ణ మద్దతుని తెలుపుతూ బస్టాండ్ సెంటర్ నుంచి భగత్ సింగ్ విగ్రహం వరకు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి నివాళులర్పించారు.ఈ సందర్భంగా రజక సంఘం నాయకులు రేసు ఎల్లయ్య, బూరుగడ్డ సత్యరాజు మాట్లాడుతూ...నాగర కర్నూల్ ఉమ్మెర గ్రామంలో జరిగిన మల్లన్న జాతరలో రజక కులానికి (చాకలి) చెందిన కుటుంబం జాతరకు వెళ్లిన సందర్భంలో టికెట్ తీసుకోవాలని జాతరకు సంబంధించిన రెడ్డి కులానికి చెందిన యజమానులు కోరగా మేము రజక కులానికి చెందిన వారము ఊరికి సంబంధించిన విషయలలో, గుళ్ళల్లో జరిగే కార్యక్రమాలలో మంచి చెడుకు మా రజక కులస్తుల మే ముందు ఉంటాము కదా మా దగ్గర కూడా టికెట్ తీసుకుంటారా అని ప్రశ్నించిన విషయంలో వచ్చిన వాదనలో గొడవలు జరిగి రజక కుటుంబంలో వారిని కొడుతుండగా వారు రెండు నెలల పాపను యజమాని పాదాల వద్ద పాపను పడుకోపెట్టి మమ్మల్ని కొట్టకండి అని గణేష్,మౌనిక, బ్రతిమిలాడుతుండగా ఆ దేవాలయ యజమాని చిన్నారిని కాలితో విసిరి కొట్టగా ఆ చిన్నారి హాస్పటల్లో చికిత్స పొందుతూ మృతి చెందింది.మేము చాకలి వారమని తక్కువ కులం అని, మీరు రెడ్డి కులానికి చెందిన వారని,మమ్మల్ని చిన్నచూపు చూస్తూ మా కుటుంబాన్ని కొట్టి ఇబ్బంది పెడుతూ మా పాప చావుకు కారణం అయిన వారిని కఠినంగా శిక్షించాలని ఆ కుటుంబ సభ్యులు రోదన చూస్తుంటే చూసేవారికి కంటి నీరు ఆగడం లేదు ఇంకా ఈ కులమతాలను రెచ్చగొడుతున్న వారి కుల దుహంకరణకు అంతం ఎప్పుడు, లోకాన్ని చూడవలసిన ఆ చిన్నారి తక్కువ కులంలో పుట్టడం నేరమా ఇలాంటి కుల అహంకారానికి బలైన సంఘటనలు చాలా చోట్ల జరుగుతున్నాయి, వీటిని అంతం చేయాలంటే కొత్త చట్టాలు తీసుకువచ్చి కఠినంగా శిక్ష పడేలా చేయాలి ఆ పసిపాపని పొట్టన పెట్టుకున్న వారికి కఠిన శిక్ష పడాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు ముప్పారపు రాము,రాకేష్,బూరుగడ్డ నాగేష్ సతీష్, కృష్ణ,వెంకటేష్, శ్రీకాంత్, నవీన్, సమ్మయ్య,రాములు, వెంకటేష్,కృష్ణ, విశ్వకర్మ సంఘ నాయకులు గుంతోజు శ్రీను,యాదవ సంఘ నాయకులు కసనబోయిన నరేష్, గౌడ సంఘ నాయకులు గుండెబోయిన రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న హెడ్ కానిస్టేబుల్ దయానంద్ కు ఎస్సై రవి,పోలీస్ సిబ్బంది సన్మానం



జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)గత ముదున్నర ఏళ్లుగా జూలూరుపాడు పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న కనకపుడి దయానంద్ బదిలీపై ఖమ్మం వెళ్లారు.బదిలీపై వెళ్తున్న దయానంద్ ను గురువారం స్థానిక పోలీస్జూ స్టేషన్లూ లో రుపాడు ఎస్సై బాదావత్ రవి,పోలీస్ సిబ్బంది శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎస్సై రవి మాట్లాడుతూ హెడ్ కానిస్టేబుల్ గా దయానంద్ మండల ప్రజలతో మంచి సత్సంబంధాలు కలిగి పలువురి మన్ననలు పొందారని పేర్కొన్నారు.బదిలీపై వెళుతున్న ఆయన భవిష్యత్తులో ఉద్యోగ బాధ్యతల్లో ఉన్నత స్థాయికి ఎదగాలని ఎస్సై ఆకాంక్షించారు. దయానంద్ బదిలీపై వెళ్లడం తమకు కొంత బాధను కలిగించిందని పోలీస్ సిబ్బంది తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్ సిబ్బంది ఏఎస్ఐ శ్రీనివాసరావు,హెడ్ కానిస్టేబుల్ రాజేశ్వరరావు, కానిస్టేబుల్ లు సూర్యం, రామకృష్ణ,కృష్ణ,వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## అల్లాడి యాలాద్రి పార్థివదేహానికి కాంగ్రెస్ నాయకుల నివాళి



యాలాద్రి పార్థివ దేహాన్ని సందర్శించిన లేళ్ల వెంకటరెడ్డి,అల్లాడి నరసింహారావు,మంగీలాల్ నాయక్ జూలూరుపాడు,సూర్య (మేజర్ న్యూస్)మండలంలోని కాకర్ల గ్రామానికి చెందిన అల్లాడి యాలాద్రి అనారోగ్యంతో గురువారం కన్నుమూశారు. యాలాద్రి మరణించిన సమాచారం అందుకున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి, భద్రాద్రి జిల్లా ఓబీసీ అధ్యక్షుడు అల్లాడి నరసింహారావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలోత్ మంగీలాల్ నాయక్ కాకర్ల లోని యాలాద్రి నివాసానికి వెళ్లి భౌతిక కాయానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు.వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, వెంగన్నపాలెం మాజీ ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదన్ రావు,అల్లడి లింగారావు,చెవుల కృష్ణారావు, మెంతుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లోని ప్రతిభను గుర్తించేందుకే బాలమేళా - ఎంఈఓ జుంకీలాల్



జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)మండలంలోని కాకర్ల ప్రాథమిక పాఠశాలలో పడమటి నరసాపురం కాంప్లెక్స్ స్థాయి విద్యార్థులకు గురువారం బాలమేళ కార్యక్రమాన్ని నిర్వహించారు.బాలమేళా కార్యక్రమం మండల విద్యాశాఖ అధికారి జుంకీలాల్ పర్యవేక్షణలో నిర్వహించారు.ఒకటి నుండి 5వ తరగతి చదివే విద్యార్థులకు తెలుగు,గణితం,ఇంగ్లీష్ లొ ప్రతిభను గుర్తించేందుకు వారి సామర్థ్యాలను వెలికి తీసి నైపుణ్యాన్ని పెంపొందించేందుకుగాను బాలమేళా లొ రాత పరీక్ష నిర్వహించడం జరిగిందని జుంకీలాల్ పేర్కొన్నారు.కాంప్లెక్స్ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మండల స్థాయి బాలమేళాకు ఎంపిక చేయడం జరుగిశీదని ఎంఈఓ తెలిపారు.పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందచేసారు.విద్యార్థులంతా ప్రతిభను కనబరచి ఉత్తమ స్థాయిలో రాణించాలని మండల విద్యాశాఖ అధికారి జూంకిలాల్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## క్రిష్ణవేణి కి మహిళా కీర్తి రత్న జాతీయ పురస్కారం

భద్రాచలం ఆర్ సి సూర్య (మేజర్ న్యూస్):-వైద్య ఆరోగ్య శాఖలో ఆఫీస్ సబార్డినేట్ గా పని చేస్తున్న క్రిష్ణ వేణి అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా విజయవాడలో సవ్యసాచి గ్రూపు ఆఫ్ ఇండియా మరియు శ్రీశ్రీ కళావేదిక సంయుక్తంగా నిర్వహించే మహిళా దినోత్సవ వేడుకలలో మహిళా కీర్తి రత్న ( ఉమెన్స్ ఎక్సెన్స్అవార్డు 2026 ) జాతీయ పురస్కారం కి ఎంపికయ్యారు .ఈ మేరకు శ్రీ శ్రీ కళా వేదిక జాతీయఆధ్యక్షురాలు జి .ఈశ్వరీ భూషణం క్రిష్ణవేణి కి ఆహ్వానం పంపారు . మార్చి 3 న విజయవాడ బెంజి సర్కిల్ లోని సర్వోత్తమ గ్రంధాలయం లో జరిగే అంతర్జాతీయ దినోత్సవ వేడుకలో ఆమె జాతీయ పురస్కారం అందుకోనున్నారు .తెలంగాణా నాల్గవ తరగతి ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న కృషి , కరోనా కాలం లో మారుమూల గిరిజన గ్రామాలకు వెళ్లి నిత్యవసర వస్తువులు ,వస్త్రాలు అందించటం ,పలు రకాల సేవా కార్యక్రమాలు నిర్వహించినందుకు ఈ అవార్డు కి ఎంపిక చేసినట్లు నిర్వాహకులు ప్రకటించారు .ఈ సందర్భంగా క్రిష్ణ వేణి మాట్లాడుతూ తన సేవలను గుర్తించి అవార్డుకు ఎంపిక చేసినందుకు శ్రీశ్రీ కళావేదిక జాతీయ ఆధ్యక్షురాలు ఈశ్వరీ భూషణం కి కృత్తతలు తెలుపుతూ మునుముందు మరిన్ని సేవాకార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు .



## మొక్కలకు హాని తలపెడితే వదలం చర్యలు తీసుకుంటాం

**-పర్యావరణ ప్రేమికుడు డా,గోళ్ళ భూపతి రావు...**
**భద్రాచలం సూర్య ఆర్ సి (మేజర్ న్యూస్ ):-**



భద్రాచలం అంబేద్కర్ సెంటర్ దగ్గర లో ఉన్న కారు పార్కింగ్ స్థలాన్ని పర్యావరణ ప్రేమికులు వృక్షమిత్ర డా. గోళ్ళ భూపతి రావు, డా. కృష్ణ ప్రసాదు గురువారం సందర్శించారు.. అనంతరం వారు మాట్లాడారు..కార్ల పార్కింగ్ స్థలం ఏరియాలో గతం లో గ్రీన్ భద్రాద్రి ద్వారా వేసిన మొక్కలు కాపాడలేక పోయామని. ఈ సారి తప్పకుండా మొక్కలను ర క్షిస్తామని కార్ల నిర్వాహకులు తెలిపారు. వారి అభ్యర్ధన మేరకు త్వరలో పొగడ, ఆల్మండ్, స్పేతో డియా కదంబ మొక్కలు నా టుటకు ఏర్పాట్లు చేస్తామని తెలియచేశారు. అదేవిధంగా అంబేద్కర్ సెంటర్ నందు ఆటోమొబైల్ షాప్ వారు గతం లో నాటిన పొగడ మొక్క ప్రక్కన చెత్త వేయుటకు ఇనుప జాలి పెట్టి ఆ చెత్తకు మంట పెడుతున్న కారణంగా సగం చెట్టి కాలిపోయింది. ఈ విషయం లో నిజానిజాలను పరిశీలించి వెంటనే ఆ ఇనుప జాలిని తీసివేయ వలసిందిగా ఆ షాపు ఓనర్ ను ఆదేశించడమైనది. ఇతర ప్రాంతాల్లో నాటిన మొక్కల కు ఎవరైనా హనితలిపెడితే వదిలేది లేదని అటువంటి వారిపై చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా తెలియజేసారు...ఈ కార్యక్రమం లో వినను బాబు, శ్రీనివాస్ రెడ్డి ప్రవీణ్ పాల్గొన్నారు.

# సత్తుపల్లి ఏరియా లో పనిచేస్తున్న లోఈపి ఆపరేటర్స్ ను బదిలీ చేయాలి

## – వికే కోల్ మైన్స్ కి పోస్టింగ్ ఇప్పించండి – ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షుడు రజాక్ కు వినతిపత్రం



కొత్తగూడెం సింగరేణి,సూర్య( మేజర్ న్యూస్ )– సత్తుపల్లి ఏరియాలో పనిచేస్తున్న ఈ పి ఆపరేటర్స్ ను కొత్తగూడెం ఏరియాలోని వికె కోల్డ్ మైన్స్ కి బదిలీ చేయిస్తూ పోస్టింగ్ ఇప్పించాలని ఈపీ ఆపరేటర్లు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం ఐ ఎన్ టి యు సి కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షుడు ఎండి రజాక్ ని కలిసి వినతి పత్రం అందజేశారు. అయితే కొత్తగూడెం ఏరియా జీకే ఓసీలో సుమారు 20 సంవత్సరాలు ఈపీ ఆపరేటర్లుగా విధులు నిర్వహించి వికె కోల్ మైన్స్ ప్రాజెక్ట్ అనుమతులు ఆలస్యం అవ్వడం వల్ల సత్తుపల్లి జే.వి.ఆర్ ఓసీపీకి డిప్యూటేషన్ పంపించారని ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు. కాగా సుమారు 3 సంవత్సరాల నుండి ప్రతిరోజు 80 కిలోమీటర్లు ప్రయాణం చేసి విధులు నిర్వహిస్తున్నామని దానివల్ల అనేక ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. రాము ఎదుర్కొంటున్న ఇబ్బందులు దృష్టిలో ఉంచుకొని తమ డిప్యూటేషన్ రద్దు చేపించి వీకే ఓసి పర్మినెంట్ మైన్ కి పోస్టింగ్ తెప్పించాలని వినతి పత్రంలో కోరారు. ఈ సందర్భంగా ఈపీఆపరేటర్స్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉత్పత్తి ఉత్పాదకతలో క్రియాశీలక పాత్ర పోషించి సింగరేణి సంస్థ అభివృద్ధి పథంలో నడుచుటలో సింగరేణి సంస్థకే గుండె కాయగా కృషి చేస్తున్నామన్నారు. అయితే కొత్తగూడెం ఏరియాను సింగరేణి సంస్థ లో ముందు వరుసలో ఉండే విధంగా కృషి చేశామని తెలియజేశారు. సింగరేణి సంస్థలో సుమారు 30 సంవత్సరాలు విధులు నిర్వహించి 55 సంవత్సరాల వయసులో కొత్తగూడెం నుండి సత్తుపల్లికి ప్రయాణం చేసి విధులకు హాజరు కావాల్సి వస్తుందని పేర్కొన్నారు. దీనివల్ల తాము మానసికంగా, ఆరోగ్య సమస్యలు బిపి , షుగర్ వ్యాధులతో బాధపడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో స్పందించిన కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ మాట్లాడుతూ ఏరియా జనరల్ మేనేజర్ శాలెం రాజు , చింతల శ్రీనివాస్ ఇతర ఉన్నతాధికారుల తో చర్చించడం తొ పాటు ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామ్ సింగ్ , అశోక్ , సూర్యనారాయణ , శ్రీనివాస్ , ఎస్.డి హైమద్ ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

# మైనారిటీ పథకాలను సద్వియోగం చేసుకోండి

**– రాష్ట్ర మైనారిటీ నాయకులు డా.నయీమ్ ఖురేషి**



కొత్తగూడెం, సూర్య ( మేజర్ న్యూస్ )– రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా 2025– 2026 ఆర్థిక సత్సరంలో మైనారిటీ కోసం రెండు ప్రత్యేక పథకలు ప్రవేశ పెట్టారని రాష్ట్ర మైనారిటీ నాయకులు నయీమ్ ఖురేషి గురువారం ఓ ప్రకటన లో తెలిపారు. అర్హులైన వారు టిజిఓబి ఏం ఏం ఎస్ పోర్టల్ లో ఈ నెల మర్చి 1వ తేదీ వరకు దరఖాస్తు చెకోవాలని కోరారు. ఈ అవకాశాన్ని జిల్లా లో ఉన్న ముస్లిం భౌద్దులు,సిక్కులు, పార్శిలు, జైనులు, స్వయం ఉపాధి పొందేందుకు గాను ఈ పథకంలను సద్వియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఎలక్ట్రిక్ స్కూటీ పథకం యూనిట్ విలువ రూ 1.50లక్షలకి సబ్సిడీ రూ. 1.20లక్షలు అభ్యర్థి వాటా రూ. 30వేలు ఉంటుందని అర్హతలు ఆధార్, ఫుడ్ సెక్యూరిటీ కార్డుతో పాటు వయసు 21 నుంచి 40 సంవత్సరలు ఉండాలని ఆర్టియే ద్వారా డ్రైవింగ్ లైసెన్స్ పొందాలని వార్షికాదాయం గ్రామీణ ప్రాంతంలో రూ 1.5 లక్షల లోపు పట్టణ ప్రాంతలో రూ. 2 లక్షలు లోపు ఉండాలని అన్నారు. అదేవిదంగ తురకకాశి పథకం, యూనిట్ విలువ రూ 60 వేలు. 10వేలు తుల్కిట్స్ రూ. 50 వేలు జనరేటర్ దానికి అభ్యర్థి తురక కాశి ముస్లిం అయి ఉండాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీ ల కోసం తలపెట్టిన పథకాన్ని సద్వియోగం చేసుకోవాలనీ నయీమ్ ఖురేషి కోరారు.

# పసిబిడ్డను హత్య చేసిన- అగ్రకుల పెత్తందారులపై చర్యలు తీసుకోవాలి

**– సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు**




కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్)–నాగర్ కర్నూల్ జిల్లా, కుమ్మెర గ్రామంలో ఈ ఏడాది ఫిబ్రవరి 18న జరిగిన మల్లన్న జాతరలో సిలికేశ్వరం గణేష్, తల్లి చంద్రకళ , భార్య మౌనిక, అక్క కీర్తి దైవ దర్శనం కోసం వెళ్లారు. వీరిని కులం పేరుతో దూషించి, దౌర్జన్యం, దాడి చేసి గణేష్ యొక్క 2నెలల పసి బిడ్డను ఆ గ్రామ అగ్రకుల పెత్తందారులు కులం పేరుతో దూషించి, దౌర్జన్యం, దాడిచేసి మానవమృగాల్లా ప్రవర్తించి, 2 నెలల పసిబిడ్డను హత్య చేశారని ఆరోపించారు.ఈ ఘటన కు బాధ్యులైన వ్యక్తులను, కేసు జాప్యం చేస్తున్న పోలీసుల పై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహిళలని కూడా చూడకుండా, నానా బూతులు తిట్టి అవమానించారు. ఇదేమిటని సోషల్ మీడియాలో ప్రశ్నించిన గణేష్‌ను మూడున్నర గంటల పాటు అదే పెత్తందారులు ఒక గదిలో నిర్భంధించి చితకబాదారన్నారు.తన భర్తను కొట్టొద్దని కాళ్ళమీద పడి మౌనిక బతిమిలాడి వేడుకున్నా, కాళ్లతో తన్నారే కానీ, కనీసం కనికరించలేదని ఆరోపించారు. ఘటన జరిగి 7 రోజులైనప్పటికీ నేరస్తులందరినీ అరెస్టు చేయలేదని అన్నారు. హత్య జరిగితే అటేమ్ టు మర్డర్ కేసు పెట్టడం అన్యాయం అన్నారు. తక్షణమే 9మంది హంతకును అరెస్టు చేసి, రిమాండ్‌కు పంపి, కఠినంగా శిక్షించాలని కోరారు. హంతకులను రక్షించేందుకు ప్రయత్నిస్తున్న డీఎస్పీ, సీఐ, ఎసఐలను సస్పెండ్ చేయాలని,ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చూడాలని కోరారు.కుల వివక్ష దాడులు, హత్యలు, అత్యాచారాలను అరికట్టాలనీ కోరారు.

# అంతర్జాతీయ కార్మిక సంస్థ ప్రమాణాలపై ఓహెచ్ఎస్ డాక్టర్లకు శిక్షణా

కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)– అంతర్జాతీయ కార్మిక సంస్థ ( ఐ ఎల్ ఓ) ప్రమాణాలను అనుసరించి కోల్ అనుబంధ సంస్థలలోని బొగ్గు గనులలో పని చేసే ఉద్యోగులకు కోల్ వర్కర్ నిమోకోనియోసిస్ నిర్ధారణ కోసం జరిపే చెస్ట్ రేడియోగ్రాఫ్ క్లాసిఫికేషన్ పై అవగాహన కల్పించుట కొరకు గురువారం కొత్తగూడెం ఇల్లందు క్లబ్ నిర్వహించారు.డిజిఎంఎస్(డైరక్టరేట్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ ) వారి సహకారముతో రెండవ జోనల్ వర్క్ షాప్ లో భాగముగా 2 రోజుల పాటు అనగా గురు, శుక్రవారం రెండు రోజులపాటు ఓహెచ్ఎస్ డాక్టర్లకు నిర్వహించే వర్క్ షాప్ కార్యక్రమాన్ని ప్రారంబించారు. సిఎంఓ ఆర్.కిరణ్ రాజ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలు గాడైరక్టర్(ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ, డైరక్టర్(ఈ&ఎం) ఎం.తిరుమల రావు, డిజిఎంఎస్ అడ్వైసర్ అండ్ రిటైర్డ్ డిఎంఎస్ డా. కౌశిక్ సర్కార్ హాజరై ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి వర్క్ షాప్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డైరక్టర్(ఆపరేషన్స్) .ఈ కార్యక్రమంలో డైరక్టర్(ఆపరేషన్స్) శ్రీ ఎల్.వి.సూర్యనారాయణ, డైరక్టర్(ఈఅండ్ ఎం) ఎం.తిరుమల రావు, డిజిఎంఎస్ అడ్వైసర్ అండ్ రిటైర్డ్ డిఎంఎస్ డా. కౌశిక్ సర్కార్ తో పాటు సిఎంఓ ఆర్.కిరణ్ రాజ్ కుమార్, జిఎం (సేఫ్టీ) కే. సాయిబాబు గారు, జిఎం(సేఫ్టీ) కేజిఎం రీజియన్ కృష్ణ గోపాల్ తివారీ, ఏసిఎంఓ ఎం.ఉష, ఓహెచ్ఎస్ డా. పి. రమేష్ బాబు, సింగరేణి వ్యాప్తముగా గల సింగరేణి ఏరియా ఆసుపత్రుల, డిస్పెంసరిల హెచ్ఓడి డాక్టర్లు, వెస్టర్న్ కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్ ( డబ్ల్యూ సి ఎల్ ), ఈఎస్ఐసి ( ఈ ఎస్ ఐ సి ), ఇతర సంస్థల నుండి వచ్చిన వైద్యులతో కలిపి మొత్తం 50 మంది డాక్టర్లు ఈ వర్క్‌షాప్‌లో పాల్గొన్నారు.



# రైతులకు రైతు భరోసా వెంటనే ఇవ్వాలి

**బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొమ్మర్ల వరప్రసాద్ గౌడ్..**



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్): యాసింగి పంటకు రైతు భరోసా వెంటనే ఇవ్వాలని టేకులపల్లి బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వరప్రసాద్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ....కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు రైతుబంధు సమయానికి ఇచ్చేవారని, కాంగ్రెస్ వచ్చాక రైతులకు ఇప్పటి వరకు రెండు సార్లు రైతు భరోసా ఎగనామం పెట్టారని యాసింగి సమయం అయిపోతున్న రైతు భరోసా ఇంకా ఇవ్వలేదని అన్నారు. రైతు భరోసా విషయమై స్పందించి వెంటనే రైతులకు రైతుబంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజాపాలనని చెప్పి రైతులని, అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని అన్నారు. ఖమ్మంలో నిరుపేదల ఇళ్లను కూల్చి వారి కుటుంబాల అన్యాయం చేసిందని,నిలువ నీడ లేని పేదలు ప్రభుత్వ భూముల్లో ఇండ్లు కట్టుకుని నివసిస్తుంటే వారి ఆశలను చిదిమివేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఇండ్లను నిర్ధక్షణంగా కూల్చివేసిందని విమర్శించారు.

# పరిసరాల పరిశుభ్రత.. ప్రతి ఒక్కరి బాధ్యత.

**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్):**

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని, వీధుల్లోనూ చెత్త వేయకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని గోల్యాతండా సర్పంచ్ లకావత్ నాకా పంచాయతీలో ప్రజలకు సూచించారు. టేకులపల్లి మండలంలోని గోల్యాతండా సమీపంలోని మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ ఎక్కి అందులో శుభ్రతను గురువారం పరిశీలించారు. మల్టీపర్పస్ వర్కర్స్ తో చెత్త, మురుగు కాలువలలో క్లీన్ గా ఉండే విధంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. గోల్యాతండా పంచాయతీ అభివృద్ధిదే పనిచేస్తానని, ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.

